
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 303 | ది. 13-2-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 303 | Date :13-2-2026 | Friday | Pages : 8 | Rs.1/- |


## జాహ్నవి' కుటుంబానికి రూ.262 కోట్ల పరిహారం

(వార్తా ప్రభ)అమెరికాలోని, సియాటెల్ లో పోలీసుల కారు ఢీకొని కందుల జాహ్నవి మరణించింది. కోటి ఆశలతో ఆంధ్రా నుంచి అమెరికా వెళ్లి ఉన్నత చదువులు చదువుతుండగా, అక్కడి పోలీస్ పెట్రోలింగ్ వాహనం ఢీకొని దుర్మరణం చెందింది. ఈ కేసు విచారణకు సంబంధించి కీలక అప్ డేట్ వచ్చింది. ఆమె కుటుంబానికి ... 29 మిలియన్ డాలర్స్ అంటే భారత్ కరెన్సీలో దాదాపు రూ.262 కోట్ల పరిహారం చెల్లించేందుకు వాషింగ్టన్ రాష్ట్రంలోని సియాటెల్ సిటీ ముందుకొచ్చింది. ఈ మేరకు అగ్రిమెంట్ జరిగింది. దీనిపై సిటీ అటార్నీ జనరల్ ఎరికా ఇవాన్స్ అధికారిక ప్రకటన చేశారు.

## ఏపీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా శ్రీ బాలాజి మెడమల్లి బాధ్యతల స్వీకరణ







**అమరావతి,ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం అదనపు న్యాయమూర్తిగా శ్రీ బాలాజి మెడమల్లి గురువారం బాధ్యతలు స్వీకరించారు.హై కోర్టు మొదటి కోర్టు హాల్ లో గురువారం ఉదయం జరిగిన కార్యక్రమం లో అదనపు న్యాయమూర్తిగా బాలాజి మెడమల్లి చేత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేయించారు.అదనపు న్యాయమూర్తి శ్రీ బాలాజి మెడమల్లి వైయస్సార్ కడప జిల్లా, రాజంపేటలో జన్మించారు. హైదరాబాద్ లో న్యాయ శాస్త్ర విద్యను పూర్తి చేసుకున్న ఆయన న్యాయవాది గూడపాటి వెంకటేశ్వరరావు వద్ద జూనియర్ గా ప్రాక్టీస్ ప్రారంభించారు.2004 నుండి 2006 వరకు ఏజీపీగా పనిచేశారు.2018లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ గా సేవలందించారు. ఈకార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు ,అదనపు సొలిసిటర్ జనరల్ చల్ల ధనంజయ,అడ్వకేట్ జనరల్ డి. శ్రీనివాస్,బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి,హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, పలువులు రిజిస్ట్రార్లు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేద పిల్లలు ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు, డాక్టర్లు కావాలన్నదే సీఎం లక్ష్యం

- పి 4 ద్వారా రాష్టంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు
- అంబేద్కర్ స్ఫూర్తితో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి
- కృషి, పట్టుదల, సంకల్పం ఉంటే దేన్నయినా సాధించగలం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**అమరావతి, ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేద పిల్లలు ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు, డాక్టర్లు కావాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం నాడు అమరావతిలోని తాడేపల్లి ఎస్సీ కార్పోరేషన్ కార్యాలయంలో సివిల్స్ ఉచిత ఆన్లైన్ శిక్షణను మంత్రి ప్రారంభించారు. ఎస్సి కార్పొరేషన్ ఆధ్వర్యంలో సివిల్స్ కి ప్రిపేర్ అయ్యే ఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా ఫిజిక్స్ వాలా ఆన్లైన్ కోచింగ్ తో పాటు ట్యాబులు, మెటీరియల్స్ పంపిణీ చేయనున్నారు. ఈ సంధర్బంగా మంత్రి మాట్లాడుతూ.... గత వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ స్టడీ సర్కిల్ ని నిర్వీర్యం చేసింది. నేడు స్టడీ సర్కిల్ ద్వారా విజయవాడ, విశాఖ, తిరుపతి కేంద్రాలుగా సివిల్స్ కి ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇస్తున్నాం. రెసిడెన్షియల్ సివిల్స్ శిక్షణకు అర్హత సాధించలేని అభ్యర్థులకు ఉచితంగా ఆన్ లైన్ శిక్షణ ఇస్తున్నాం. పేద పిల్లలు ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు, డాక్టర్లు కావాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం. మీకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు అందిపుచ్చుకుని అంబేద్కర్ స్ఫూర్తితో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి. కృషి, పట్టుదల, సంకల్పం ఉంటే దేన్నయినా సాధించగలం. పేద పిల్లల సంక్షేమం, ఆరోగ్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. డా. బిఆర్ అంబేద్కర్ గురుకులాల్లో ఐఐటీ నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 3 నుంచి 10 కి పెంచాం.

## కళాశాలల అనుమతుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు

- త్వరలో వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నియామకం చేపడతాం
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్



**అమరావతి :ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలో అక్రమాలకు సంబంధించి ఆధారాలు పంపితే తప్పనసరిగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ పరిధిలో కళాశాలల అనుమతుల్లో అవకతవకలపై రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమధానమిస్తూ... గతంలో ఈ విషయమై ఎమ్మెల్యే రిప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. నిబంధనలు ఉల్లంఘించి అనుమతులు పొందిన కళాశాలల వివరాలు పంపితే చర్యలు తీసుకుంటాం. అఫ్లియేషన్ కు ఒక్కొక్క యూనివర్సిటీ పరిధిలో ఒక్కో విధానం పాటిస్తున్నారు. దానిని స్టాండర్డైజ్ చేయడానికి యూనిఫైడ్ యాక్ట్ తేవడానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తోంది. అఫ్లియేషన్ స్ట్రీమ్ లైన్ చేసి డిజిటలైజేషన్, జియోట్యాగింగ్, ఫోటోస్, వీడియోస్ తో సహా ఆన్ లైన్ లైన్ పెట్టేలా చర్యలు తీసుకుంటున్నాం. త్వరలో పకడ్బందీ నిబంధనలు రూపొందించి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నియామక ప్రక్రియ చేపడతామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ... నన్నయ్య వర్సిటీ ప్రతిష్టాత్మకమైనది, 400కుపైగా అఫ్లియేటెడ్ కళాశాలలు ఉన్న ఏకైక యూనివర్సిటీ. గత ప్రభుత్వంలో మితిమీరిన అక్రమాలు జరిగాయి. ఏవిధమైన మౌలిక సదుపాయాలు, కావాల్సిన సిబ్బంది లేకుండా ముడుపులు తీసుకొని అధికారులు అనుమతులు ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒకే అధ్యాపకుడు అయిదారు కాలేజీల్లో కూడా పనిచేస్తున్నట్లు చూపి అనుమతుల ఇచ్చారు. యూనివర్సిటీ అధికారులు కుమ్మక్కై ఈ అవకతవకలకు పాల్పడి విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు. మంత్రి నారా లోకేష్ నేతృత్వాన విద్యావ్యవస్థలో ప్రక్షాళన తెస్తున్న నేపథ్యంలో ఇప్పుడు కూడా అధికారులు అక్రమాలకు పాల్పడటం దారుణం. అనుమతులు ఇచ్చే సమయంలో టెంపరరీ సినిమా సెట్టింగ్ వేస్తున్నారు. యూనివర్సిటీ అధికారులు కుమ్మక్కై అనుమతులు ఇచ్చేస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ప్రతి మూడేళ్లకు ఒకసారి మారుతుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో నన్నయ్య యూనివర్సిటీకి కౌన్సిల్ నియమించారు. మంత్రి అనుచరుడు ఒకరు, మాజీ ఎమ్మెల్యే మామ ఒకరిని సభ్యులుగా నియమించారు. వీరితో యూనివర్సిటీ అధికారులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారు. నన్నయ యూనివర్సిటీ ఏర్పాటు నుంచి అవకతవకలకు అడ్డాగా మారింది. టెండర్ల విషయంలో వారికి నచ్చిన వారికి టెండరు దక్కేలా నిబంధనలు రూపొందిస్తున్నారు. వారి అక్రమాలకు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మద్దతు ఇస్తోంది. గత ప్రభుత్వంలో అక్రమాలకు రాచబాట వేశారు. గతంలో చేపట్టిన ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ నిర్మాణం ఇప్పటికీ పూర్తికాలేదు. బిల్లులు మాత్రం పెద్దఎత్తున డ్రా చేసుకున్నారు. ఫీజుల విషయంలో డీడీలు క్లోనింగ్ చేసి దారుణమైన దోపిడీకి పాల్పడ్డారు. ఎగ్జామినేషన్ ఫీజుకు ఇచ్చిన ఒకే డీడీని పదిహేను కాలేజిలకు అదే నెంబరుతో సబ్మిట్ చేశారు. సీనియర్లను పక్కనబెట్టి చాలామంది జూనియర్లకు ప్రమోషన్లు ఇస్తున్నారు, చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే బలరామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## వక్ఫ్ ఆస్తుల కు రక్ష కల్పించండి

**అహేలే సున్నతుల్ జమాత్ కన్వీనర్ అల్తాఫ్ బాబా మున్సిపల్ చైర్మన్ కు ఫిర్యాదు**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 12(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గజరాజు చెరువు కట్ట సర్వే నంబర్ 433 సమీపంలో వక్ఫ్ గజిట్ 1962, సీరియల్ నెంబర్ 762 ప్రకారం మసీదు గడ్డ 11 ఎకరాల 25 సెంట్లు ముస్లిం బరియల్ గ్రౌండ్ కు చెందినది. గతంలో స్మశానాను ఆక్రమించి వీటిపిఎస్ వారు .మిగిలిన భూమిని మున్సిపాలిటీ ఆక్రమించి రెవిన్యూ ఎన్ఓసీ తీసుకొని వక్ఫ్ భూమిని ఇష్టానుసారంగా ఆయుర్వేదిక్ హాస్పిటల్ నిర్మాణానికి ఇవ్వడం వ్యతిరేకిస్తున్నామని ఆహలే సున్నతుల్ జమాత్ కన్వీనర్ అల్తాఫ్ బాబా తెలిపారు.అధికారులకు, ప్రభుత్వాలు మైనార్టీ ఆస్తులపై ఏ విధమైన కుట్ర జరుగుతుందో... అని అనుమానం వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఉన్నత అధికారులు వెంటనే స్పందించి ఆక్రమణలు నిలుపుదల చేయాలని లేని పక్షంలో ఉన్నత న్యాయస్థానం ఆశ్రయించి న్యాయం కోసం పోరాడుతామని హెచ్చరించారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు మసీదు గడ్డ 15 ఎకరాల భూమిపై సంబంధిత ఫిర్యాదుల వందల పేజీలలో సుమారు 80 పేజీల నివేదికను ఫిర్యాదు రూపంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ఫిర్యాదు చేశారు. ఉన్నత అధికారులకు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు... వెంటనే తీర్మానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.


మహారాజశ్రీ 2వ అదనపు సివిల్‌జడ్జి
(సీనియర్ డివిజన్)కోర్టు, విజయవాడలో
I.P.No.69/2025

Between

R. Pratapa Reddy ......... పిటీషనర్

And

V. Shiva Shankar Rao & 24 other ... రెస్పాండెంట్స్

To

R1 **Vejendla Shiva Shankara Rao**, D.No.39-1-86, Garapati Complex, 1st Floor, Pidiyya Street, Labbipeta, Vijayawada-10

R23 **R.Ashok Reddy**, S/o. Eswara Reddy Flat No.101, Old No.5 Route, Ashok Nagar, Vijayawada-08.

R23 **R.Vineela**, W/o. Ashok Reddy, Flat No.101, Old No.5 Route, Ashok Nagar, Vijayawada-08.

పై నెంబరు దావాలో రెస్పాండెంట్స్ R1, R23, R24 అయిన మీ హాజరు నిమిత్తము కోర్టు వారు ది.**19-02-2026**వ తేదీన ఉదయం **10-30** ని॥లకు వాయిదా వేసి యున్నారు. కావున వాయిదా రోజున మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరు కావలయును. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది: **19-02-2026.**

తానికొండ చిరంజీవి
అడ్వకేటు, విజయవాడ.


## రాష్ట్రంలో 44వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు



**హైదరాబాద్ :ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సిపిఆర్‌వో జి. మల్సూర్‌లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాలతో సమావేశమై వారి సూచనలు, అభిప్రాయాలను సవివరంగా పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేసి జి.ఓ. 103ను జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మరియు డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకు పైగా కార్డుల సంఖ్య పెరుగుతుందని మంత్రి వివరించారు. 2.50 లక్షల పైగా సర్క్యులేషన్ ఉన్న 8 పత్రికలకు 6,256 కార్డులు, 75 వేల నుండి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న24 పత్రికలకు 17,784 కార్డులు , 25001 నుంచి 75 వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30 పత్రికలకు 3,390, అదేవిధంగా 15001 నుంచి 25000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661 , 15వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226, పీరియాడికల్స్‌కు 624, 20 న్యూస్ ఏజన్సీలకు 68 అక్రిడిటేషన్‌లు పొందుతాయని తెలిపారు. అలాగే 21 శాటిలైట్ ఛానళ్లకు 4,431 కార్డులు, 8 జాతీయ ఛానల్స్‌కు 32, వంద లోకల్ కేబుల్ ఛానళ్లకు 200 ,డిజిటల్ మీడియా విభాగానికి 10 కార్డులు మొత్తంగా 44,706 కార్డులు కేటాయించినట్లు తెలిపారు.

## ఉల్లాసంగా...ఉత్సాహంగా గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ 45వ వార్షికోత్సవాలు

**- స్టేట్ టాపర్లకు శేషాద్రిరావు పేరిట అవార్డుల ప్రదానోత్సవం...**




**గుడ్లవల్లేరు, ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శేషాద్రిరావు నాలెడ్జి విలేజ్‌లోని గుడ్లవల్లేరు ఎ.ఎ.ఎన్.ఎమ్ అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్. పాలిటెక్నిక్ 45 వ వార్షికోత్సవ వేడుకలను ఉల్లాసంగా...ఉత్సాహంగా నిర్వహించారు. క్రీడా, సాంస్కృతిక, సాంకేతిక విద్యా విజయాల వేదిక అయిన గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ 45 వ వార్షికోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కళాశాల పూర్వ విద్యార్థి నార్త్ అమెరికా తెలుగు సొసైటీ మాజీ చైర్మన్, జేసీజీ టెక్నాలజీ ప్రెసిడెంట్ గుత్తికొండ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. గుత్తికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ తాను ఈ కళాశాలలో విద్యార్థిగా ఉన్న రోజులే తనకు జీవితంలో బలమైన పునాది వేశాయన్నారు. ఇక్కడ పొందిన సాంకేతిక జ్ఞానం, క్రమశిక్షణ, అధ్యాపకుల మార్గదర్శకత్వం వల్లనే నేడు అమెరికాలో సివిల్ ఇంజినీరింగ్ రంగంలో స్థిరపడగలిగానని చెప్పారు. తన విజయానికి ఈ కళాశాలే కారణమని గర్వంగా చెప్పుకుంటున్నానని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడమే కాకుండా నైపుణ్యాభివద్ధిపై దష్టి సారించాలన్నారు. మారుతున్న సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా కొత్త నైపుణ్యాలను అలవర్చుకోవడం అత్యంత అవసరమన్నారు. కష్టపడి పనిచేయడం, నిరంతర అభ్యాసం, క్రమశిక్షణతో ముందుకు సాగితే ప్రపంచంలో ఎక్కడైనా అవకాశాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ రోజు ప్రతిభకు గుర్తింపుగా బహుమతులు పొందిన విద్యార్థులందరికీ తన అభినందనలు తెలిపారు. ఈ విజేతలు ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని కోరుకున్నారు. విద్యార్థులను ఉద్దేశిస్తూ పంచ సూత్రాలను బోధించారు. లక్ష్య సాధనలో తపన, అభిరుచి గల రంగంలో పూర్తి అవగాహన, బలమైన సత్ సంబంధాలు, ఆర్థిక బలం, స్వీయ సంకల్పం వంటివి విజయాలు కోరుకునే విద్యార్థులలో తప్పనిసరిగా ఉండాలని సందేశం ఇచ్చారు, అలాగే ఇష్టంతోనే కష్టాలను జయించవచ్చునన్నారు. నమ్మకంతోనే నాణ్యమైన నైపుణ్యాలను సాధించవచ్చని ఓర్పుతోనే వైఫల్యాలను అధిగమించవచ్చని విద్యార్థులకు హితవు పలికారు. యావత్ ప్రపంచం మొత్తం నైపుణ్యం, మంచి వ్యక్తిత్వం గల వ్యక్తుల కోసం ఎదురు చూస్తుందన్నారు.

## ఉద్యోగుల హక్కుల పరిరక్షణే మా లక్ష్యం

- మా ప్రతి అడుగు ఉద్యోగుల ప్రయోజనాలు వైపే
- వేతన సవరణ కమిటీ నియామకాన్ని వెంటనే చేపట్టాలి
- నూతన కార్మిక, పీఎఫ్ఆర్‌డీఏ చట్టాలను రద్దు చేయాలి
- ఏపీ ఎన్‌జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ






**విజయవాడ, ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమమే మా ప్రధాన లక్ష్యమని ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి అడుగూ ఉద్యోగుల ప్రయోజనాల దిశగా వేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక, ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు గురువారం ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విజయవాడ బందరు రోడ్డులోని పంచాయతీరాజ్ కార్యాలయ ఆవరణలో లంచ్ అవర్ డిమానిస్ట్రేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీవీ రమణ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మెకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసనలు తెలియజేస్తూ సంఘీభావం ప్రకటిస్తున్నారని తెలిపారు. ఇది ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన ప్రజాస్వామ్య పోరాటమని పేర్కొన్నారు. నూతన కార్మిక చట్టాలు, పీఎఫ్ఆర్‌డీఏ చట్టాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేతన సవరణ కమిటీని నియమించి, సీపీఎస్ రద్దు దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పెరుగుతున్న ధరల దృష్ట్యా వేతన సవరణ కమిటీని ఆలస్యం చేయకుండా వెంటనే నియమించి ఉద్యోగుల వేతనాలను సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడంతో పాటు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలన్నారు. వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, పదోన్నతుల్లో జరుగుతున్న నష్టాన్ని భర్తీచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగులకు నష్టం కలిగించే ఎలాంటి చట్టాలునైనా, నిబంధనలునైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తే వాటిని ప్రతిఘటించి ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూసేందుకు ఏపీ ఎన్‌జీజీవో సంఘం పూర్తి బాసటగా నిలుస్తుందన్నారు.కార్యక్రమంలో ఏపీ ఎన్‌జీజీవో ఎన్‌టీఆర్ జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన విద్యాసాగర్ ఉద్యోగులకు సంబంధించి ప్రభుత్వంనుంచి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలతో పాటు డిమాండ్ల సాధనకు అడుగులు వేస్తున్నారన్నారు. డీఏ అరియర్స్, సీపీఎస్ ఉద్యోగుల బకాయిల చెల్లింపులో కొంత పురోగతి ఉందన్నారు. ప్రధానంగా 2023 జూలై నెలలో నియమించాల్సిన వేతన సవరణ కమిటీ (పి.ఆర్.సి.) చైర్మన్ నియామకంలో జాప్యం జరగకుండా బుధవారం నుంచి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో కమిటీ నియామకంపై స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలన్నారు. ప్రభుత్వం వైపు నుంచి ఈ అంశంలో స్పష్టత లేని పక్షంలో ఏపీ జెఎసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ముందుకెళ్తామన్నారు.కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా శాఖ కార్యవర్గ సభ్యులు వీవీ ప్రసాద్, బి.సతీష్ కుమార్, పి.రామకృష్ణ, బీవీ రమణ, వి.నాగార్జున, ఎం.రాజుబాబు, నగర శాఖ అధ్యక్ష కార్యదర్శులు సీవీఆర్ ప్రసాద్, ఎస్‌కే నజీరుద్దీన్, టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎల్ సోమయాజులు, ఆర్ అండ్ బీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మునికేశవులు, పంచాయతీరాజ్ డిప్లొమా అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వెంకట్‌రెడ్డి, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.సాంబశివరావు, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బెల్లా రవికి భారీగా యువ న్యాయవాదుల మద్దతు



**విజయనగరం లీగల్, ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శుక్రవారం జరగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో మొత్తం 143 మంది అభ్యర్థులు తలపడనున్నారు. 25 మెంబర్లకు గాను 30 శాతం మహిళా అభ్యర్థులకు కేటాయించారు. రెండు నామినేటెడ్ సీట్లు కాగా, మిగిలిన సీట్లకు అభ్యర్థులు పోటీపడుతున్నారు. విజయనగరం బార్ అసోసియేషన్ నుంచి బెల్లా రవి కూడా 88 నెంబరు అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. విజయనగరం బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా, ఎన్‌డిపిఎస్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబరుగా, ప్రభుత్వ న్యాయవాదిగా పలు పదవులు అధిరోహించి, ప్రస్తుతం నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరోలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్నారు. సివిల్, క్రిమినల్ కేసులలో దిట్టగా పేరుపొందారు. ఈయనకు విజయనగరం జిల్లా నుండే కాక అన్ని జిల్లాల నుండి అనేకమంది యువ న్యాయవాదులు, సీనియర్లు మద్దతు తెలుపుతున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తున్న వారికి పోలీసు అధికారుల సత్కారం



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ):**సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు,లా అండ్ ఆర్డర్ సిబ్బందితో కలిసి రోడ్డు భద్రతపై వినూత్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తున్న వాహనదారులను ప్రత్యేకంగా గుర్తించి అభినందించారు.హెల్మెట్‌లు ధరించిన ద్విచక్రవాహనదారులు,సీటు బెల్టులు వినియోగిస్తున్న కారుదారులు,సరైన యూనిఫాం ధరించిన ఆటో డ్రైవర్లకు గులాబీ పువ్వులు,చాక్లెట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే నిర్దేశిత జీబ్రా క్రాసింగ్‌లను ఉపయోగిస్తున్న పాదచారులను కూడా ప్రశంసించారు.రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు బాధ్యతాయుత రహదారి వినియోగదారులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ, మియాపూర్ లా అండ్ ఆర్డర్ ఎస్‌హెచ్‌ఓ,ఇతర పోలీసు సిబ్బంది చురుగ్గా పాల్గొన్నారు

## టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ రామకృష్ణను అభినందించిన జనసేన శ్రేణులు..



**గుడివాడ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి):** కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన 29వ వార్డు మాజీ కౌన్సిలర్ సొంటి రామకృష్ణను బేతవోలులోని ఆయన స్వగృహంలో జనసేన ఇన్చార్జి శ్రీకాంత్ మరియు ఆ పార్టీ నాయకులు గురువారం అభినందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. మంచి వ్యక్తి అయిన రామకృష్ణ కౌన్సిలర్ గా 29వ వార్డు అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. నిబద్ధత కలిగిన రాజకీయాలతో ముందుకు వెళ్లే రామకృష్ణను జిల్లా అధికార ప్రతినిధిగా ఎంపిక చేసిన ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపారు. కూటమి పార్టీల సమన్వయంతో ప్రజలకు మంచి చేసేలా తామంతా ముందుకు సాగుతామని శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, జనసేన నాయకులు బుడమ రాజు, స్థానిక టిడిపి జనసేన పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలోచించి అడుగు వేస్తే విజయం మీదే

**త్రిబుల్ ఐటీ ఫ్యాకల్టీ ఆదిశేషు**




**విస్సన్నపేట ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక కెవిఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కాలేజీ ఫేర్వెల్ పార్టీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా త్రిబుల్ ఐటీ ఫ్యాకల్టీ ఆదిశేషు పాల్గొన్నారు. కె.వి.ఆర్ విద్యా సంస్థ అధినేత కోచింగ్ అకాడమీ నుండి జూనియర్ కళాశాల ను ఏర్పాటు చేయటం అదే సమయంలో ఒకేషనల్ విద్యను భాగస్వామ్యం చేయటం సంతోషకరమని ఆయన అన్నారు. ఒకేషనల్ విద్య తో పాటు పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించేందుకు స్కిల్ డెవలప్మెంట్ జాబ్ ట్రైనింగ్ లైఫ్ సిల్క్ తదితర అంశాలలో అనుభవజ్ఞులైన ప్యాకల్టీలచే సెక్షన్ ఇప్పించటం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులకు గొప్ప వారశీ అని చెప్పారు. పలువురు విద్యార్థులు జరిగిపోయిన విద్యా సంవత్సరంలో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత కె.వి.ఆర్ మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదలతో ఈ విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించిన ప్రతి ఒక్కరికి తమ ఆశీస్సులను అందించారు. ప్రపంచంలో ఎక్కడ నివసిస్తున్న అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను అని తల్లితండ్రులకు చదువుకున్న విద్యాసంస్థకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి పాత శివాలయం అన్ని హంగులతో ముస్తాబు..

● మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి.. ● పాత శివాలయం ఈవో నటరాజన్ షణ్ముగం వెల్లడి





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనివన్ టౌన్ లోని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి మహోత్సవాలు ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో నటరాజన్ షణ్ముగం తెలిపారు. గురువారం మహాశివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను దేవాలయ ప్రాంగణంలో ఈవో నటరాజన్ షణ్ముగం, ప్రధానార్చకులు రాచకొండ నాగరాజు శర్మ, మురళి నంబూద్రి, రాఘవేంద్ర శర్మలు సంయుక్తంగా ఆవిష్కరించారు. అనంతరం ఈవో నటరాజన్ షణ్ముగం, ప్రధానార్చకులు రాచకొండ నాగరాజ శర్మ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం నాడు వేలాదిగా భక్తులు స్వామి దర్శనానికి తరలివచ్చే అవకాశాలు ఉన్న దృష్ట్యా వారికి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చిన్నారులకు పాలు,బిస్కెట్లు, యాత్రికులకు మంచినీరు ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించామని 13న బలిహరణ 14వ తేదీ రావణబ్రహ్మ వాహన పై గ్రామోత్సవం ఉంటుందన్నారు. 15వ తేదీ మహాశివరాత్రి లింగోద్భవ సమయంలో స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు జరిపిస్తామని తెలిపారు. శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు వివరించారు. 16 సాయంత్రం నాలుగు గంటలకు ఏకకాలంలో ఒకే రథంపై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి, శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి, వసంత మల్లికార్జున స్వామి వార్ల రథోత్సవం కన్యకా పరమేశ్వరి అన్న సత్రం కమిటీ నేతృత్వంలో జరుగుతుందని వివరించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు 19, 20 తేదీలలో జరిగే స్వామివారి పవళింపు సేవలతో ఈ ఉత్సవాలు పరిసమాప్తి అవుతాయని స్పష్టం చేశారు. సమావేశంలో ఫెస్టివల్ ఆఫీసర్ నాగరాజు, అర్చకులు కొత్తపల్లి సాయి కృష్ణ శర్మ, దేవస్థానం సిబ్బంది అప్పారావు, సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నెల నెలా 12 తేదీనపేదలకు అన్నదానం చేస్తున్న ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు...

**కళ్ళే లలిత ట్రస్ట్ ద్వారా పేదలకు అన్నదానం**

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కళ్ళే లలిత వీధిలో 51నెలలు నుండి ప్రతి నెల నిత్యాన్నదానం. చేస్తున్నారు.అన్నార్తులకు అండగాకళ్ళే లలిత ట్రస్ట్ ద్వారా పేదలకు ప్రతి నెల అన్నదానం నిర్వహిస్తున్నామని ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు .అజిత్ సింగ్ నగర్‌కళ్ళే లలిత వీధిలో గత 51నెలలు నుండి ప్రతి నెల పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.ఇందులో భాగంగానే గురువారం పేదలకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని దివంగత కళ్ళే లలిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు.సింగ్ నగర్ ప్రాంతంలో స్వర్గీయ కళ్ళే లలిత జ్ఞాపకార్థం, కళ్ళే లలిత వీధిలో ప్రతి నెల అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ట్రస్ట్ డైరెక్టర్లు సేవలు ఎనలేనిదని అన్నారు.స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 51నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తమకు కలిగిన ఆర్థిక స్థోమత బట్టి పేదలకు ఆహారాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు.కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదల



ఆకలి తీర్చాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల వారికి బోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ద్వారా పేదలకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మిముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్,చందన సురేష్,ప్రసాద్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గోద్రేజ్ ఆగ్రోవెట్ 'టకాయ్' మార్కెట్లోకి విడుదల

**ముంబాయి :ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గోద్రేజ్ ఆగ్రోవెట్ సరికొత్త కీటక నాశని టకాయ్ మార్కెట్లోకి విడుదలైంది. ఈ సందర్భంగా ఓ హోటల్లో జరిగిన కార్యక్రమంలో గోద్రేజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొడక్షన్ బిజినెస్ సీఈవో ఎస్ కే రాజవేలు మాట్లాడుతూ భారతదేశంలో వైవిధ్యభరితమైన వాతావరంలో వరి సాగు చేసిన రైతుల ప్రయోజనాల కోసం తమ సంస్థ టకాయ్ ని అందుబాటులోకి తెచ్చిందని చెప్పారు. జపాన్ కు చెందిన ఐఎస్కె సంస్థ సైక్లాప్రిన్ టీహెచ్ఎం టెక్నాలజీతో ఈ టకాయ్ ని రూపొందించిందని తెలిపారు. వరిలో ప్రధానంగా కాండం తొలిచే పురుగు, ఆకు ముడత పరుగులను నాశనం చేయడంలో ఇది అత్యంత ప్రభావవంతంగా పని చేస్తుందని వివరించారు. నాట్లు వేసిన తర్వాత కీలకమైన ప్రాథమిక




దశ అయిన 15 నుంచి 30 రోజుల మధ్య ఒకసారి, మళ్లీ 40 నుంచి 60 రోజుల మధ్యలో ఒకసారి 160 మిల్లీ లీటర్ల మోతాదులో పిచికారీ చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఈ మందు పంటలను ఆశించిన పురుగులు ఆహారం తీసుకోకుండా తక్షణమే అడ్డుకుంటుందని, దీర్ఘకాలం పాటు తెగుళ్లను అదుపు చేస్తుందని తెలిపారు. దీనివల్ల రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని, ఉత్పత్తి పెరుగుతుందని, స్థిరమైన మంచి ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. టకాయ్ అనేది వరితోపాటు మొక్కజొన్న, మిరప, క్యాబేజీ, సోయాబీన్, శనగ, చెరుకుబ పంటలకు కూడా వినియోగించవచ్చని వివరించారు. రైతుల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణ కోసం తమ సంస్థ చిత్తశుద్ధితో పని చేస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో జోనల్ హెడ్ మధు, అసిస్టెంట్ మేనేజర్ మురళి మోహన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు సత్వరమే నిధులు మంజూరు చేయండి.

**బాధ్యతలు స్వీకరించిన నూతన కమీషనర్ కి ఏం.ఎల్. ఏ.గాంధీ శుభాకాంక్షలు**

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ):**నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారి జి. సృజన ను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మర్యాదపూర్వకంగా కలిశారు. మాదాపూర్ న్యాక్ భవనంలోని కార్యాలయంలో శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,దొడ్ల వెంకటేష్ గౌడ్,ఉప్పలపాటి శ్రీకాంత్,పలువురు నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పెండింగ్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని,రోడ్ల మరమ్మత్తులు, చెరువుల సుందరీకరణ,పార్కుల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై



ప్రత్యేక దృష్టి సారించాలని గాంధీ కోరారు.అభివృద్ధి పనులకు నిధులు సకాలంలో మంజూరు చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు.దీనిపై కమిషనర్ సృజన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## జాతీయ స్థాయి సాంస్కృతిక పోటీల్లో కెబిఎన్ ప్రతిభ



**విజయవాడ పశ్చిమ, ఫిబ్రవరి 12:(వార్తా ప్రభ ప్రతినిధి)**విజ్ఞాన్ యూనివర్శిటీ ఈ నెల 6,7 తేదీల్లో నిర్వహించిన జాతీయస్థాయి సాంస్కృతిక పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరచి వివిధ విభాగాల్లో బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. గురువారం కాలేజీలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విజ్ఞాన్ యూనివర్శిటీలో జరిగిన పోటీల్లో దేశవ్యాప్తంగా 20 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ పోటీల్లో తమ విద్యార్థులు ఫోక్ డ్యాన్స్ విభాగంలో తృతీయ బహుమతి (రూ.8 వేలు క్యాష్ ప్రైజ్), వాద్య సంగీతం సోలో విభాగంలో తృతీయ బహుమతి (రూ.1,000 క్యాష్ ప్రైజ్), షార్ట్ ఫిల్మ్ పోటీలో తృతీయ బహుమతి (రూ.12 వేలు క్యాష్ ప్రైజ్), మెహంది విభాగంలో ద్వితీయ బహుమతి (రూ.1,500 క్యాష్ ప్రైజ్), మండల ఆర్ట్స్ విభాగంలో తృతీయ బహుమతి (రూ.1,000 క్యాష్ ప్రైజ్) గెలుచుకున్నట్లు చెప్పారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు కళలు, సాంస్కృతిక అంశాల్లో రాణించటానికి తమ సంస్థల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కళాశాల డ్రమటిక్ అసోసియేషన్ సమన్వయకర్త శేషుమణి, ప్రజ్ఞ క్లబ్ కన్వీనర్ రవిలను అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ విద్యార్థులను అభినందించారు.

## ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థికి ప్రజావైద్యశాల అండ

***రూ.10,000 ఆర్థిక సహాయం అందజేత - విద్యే భవిష్యత్తు అన్న నినాదంతో ముందడుగు***



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు ఆగిపోకూడదనే లక్ష్యంతో ప్రజావైద్యశాల మరోసారి మానవతా హృదయాన్ని చాటుకుంది. కేబీఎన్ కాలేజీలో ఇంటర్ ఎంపీసీ చదువుతున్న నవనీత్ అనే విద్యార్థి షైన్ జూనియర్ కాలేజ్ ఫీజులు చెల్లించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ప్రజావైద్యశాల యాజమాన్యం తక్షణమే స్పందించి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేసింది.ఈ సందర్భంగా డాక్టర్ వాంద్రాశి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ,"ప్రతిభ ఉన్న విద్యార్థులు డబ్బుల లేమితో వెనుకబడటం సమాజానికి నష్టం. అలాంటి వారికి తోడుగా నిలవడం మన సామాజిక బాధ్యత. విద్య ద్వారా ఒక కుటుంబ భవిష్యత్తు మారుతుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజావైద్యశాల కన్సల్టెంట్ డాక్టర్ మసరూర్ సుల్తానా, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు ఇదిపిల్లి పవన్ కుమార్, న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాయి వినయ్ కుమార్ తదితరులు పాల్గొని విద్యార్థికి ప్రోత్సాహం అందించారు. ప్రజావైద్యశాల ఇప్పటికే కేవలం రూ.20/- ఫీజుతో ఎంబీబీఎస్ వైద్యసేవలు అందిస్తూ సామాన్య ప్రజలకు చేరువైంది. పలు ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ ఆరోగ్య సేవలతో పాటు విద్యా రంగంలోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోంది. గతంలో బి.ఫార్మసీ చదువుతున్న మజ్జి ప్రజ్వల అనే విద్యార్థినికి రూ.25,000 ఆర్థిక సహాయం అందించి, అనేక పేద విద్యార్థులకు చేయూతనిస్తోంది."వైద్యం మాత్రమే కాదు... విద్య కూడా మా బాధ్యత" అనే ధ్యేయంతో ప్రజావైద్యశాల ముందుకు సాగుతోంది.

## బి.ఆర్.ఎస్.పార్టీకి యువతే కీలకం

**గుర్ల తిరుమలేష్ కు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన కె.టి.ఆర్.**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ):**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గుర్ల తిరుమలేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.జన్మదిన సందర్భంగా నందీనగర్‌లో మాజీ మంత్రి రామన్న ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పార్టీ భవిష్యత్తులో యువతే కీలక పాత్ర పోషించనుందని తెలిపారు.మీలాంటి యువకులకు రానున్న రోజుల్లో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,వాలా హరీష్ రావు,మల్లారెడ్డి, సంగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్,యాదగిరి సాగర్,సోమేశ్వర్ రెడ్డి, ప్రసాద్,బాబు మల్లేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ నాటక రచయిత టీ తాతారావు యాదవ్ కు భారీ సన్మానం



**గుంటూరు, ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఒకే రోజు నాలుగు మండలాల్లో టీ తాతారావు యాదవ్ రచించిన సాంఘిక నాటకాలు ప్రదర్శించడం జరిగింది. సబ్బవరం మండలం లోపైడవాడ రౌడీ సింహాలు, చోడవరం మండలం దెబ్బ పాలెం లో టైగర్ సింహ, యాదవ్ యూత్ వారిచే ఎలమంచిలి మండలం సోమన్నపాలెంలో కత్తిలాంటి కుర్రోళ్ళు, కసింకోట మండలం పెద్దింటి వారి పాలెం గ్రామంలో మగధీర అనే సాంఘిక నాటకాన్ని ప్రదర్శించడం జరిగింది. ఒకే రోజు తాను రాసిన నాలుగు నాటకాలను ప్రదర్శించటం తనకు ఎంతో సంతోషంగా ఉందని, ఈ కళారంగాన్ని కళాకారులు ముందుకు తీసుకువెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్టు "వార్తాప్రభ" కు తాతారావు తెలియజేయడం జరిగింది. భవిష్యత్తులో ఇంకా మంచి, మంచి నాటకాలు రాసి సమాజానికి మంచి మెసేజ్ ఇవ్వాలని సమాజాల వారు నాటక రచయిత టీ తాతారావు యాదవ్ ని కోరడం జరిగింది.

## ఎంపీడీవోకు చాట్రాయి మండలం ఎంపీడీవో గా ఇంచార్జ్



**విస్సన్నపేట ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక ఎంపీడీవో చిన్న రాట్నాలు కు ఏలూరు జిల్లా చాట్రాయి మండలం ఎంపీడీవో గా ఇంచార్జి ఇవ్వడం జరిగింది. గతంలో ఒకే జిల్లాలో అధికారులకు ఇన్చార్జి బాధ్యతలు చేపట్టేందుకు ఆదేశాలు ఇవ్వటం జరుగుతూ ఉండేది. ప్రస్తుత ప్రభుత్వంలో వినూత్నంగా సరిహద్దు జిల్లా మండల అభివృద్ధి అధికారిగా ఆదేశాలు ఇవ్వటం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు.

# గ్రామాల అభివృద్ధికి సమన్వయమే మార్గం

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.**





ఎల్బీనగర్/ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి):గ్రామాల అభివృద్ధికి అధికారులు, సర్పంచ్‌లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచించారు. గురువారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలోని గడ్డి అన్నారం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మస్తాన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే రంగారెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్‌లు,పంచాయితీ కార్యదర్శులు, రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రతి గ్రామంలో త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామానికి నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు సమస్యలు లేకుండా అధికారులు సర్పంచ్‌లతో సమన్వయం చేసుకుని అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు.వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందించడంతో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అన్నారు.త్వరలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు.

## విద్యార్థిని చితకొట్టిన ప్రభుత్వ పాఠశాల టీచర్.




మచిలీపట్నం ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) మూడో తరగతి చదువుతున్న విద్యార్థి ను పాఠశాల ఉపాధ్యాయురాలు చితకొట్టిన ఘటన బుధవారం కాలేఖాన్ పేట స్పెషల్ మున్సిపల్ ప్రైమరీ పాఠశాల లో చోటుచేసుకుంది .కూలి నాలి పనులు చేసుకుంటూ పిల్లాడిని ప్రభుత్వ పాఠశాల కు పంపిస్తున్నారు శ్రావణి దంపతులు. ప్రభుత్వ పాఠశాల లో మూడవ తరగతి ఉపాధ్యాయురాలు తన తరగతికి చెందిన ఓ విద్యార్థిని కొట్టడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ఇద్దరు విద్యార్థుల మధ్య చోటు చేసుకున్న చిన్నపాటి కొట్లాట కు కోపంతో ఊగిపోయిన ఉపాధ్యాయురాలు పిల్లాడిని ఎడపెడ కొట్టిందని, వీపుపై వాతలు తేలడంతో పాఠశాలలోనే ఐస్ క్యూబ్ తో కాపడం పెట్టారు... అని తల్లి శ్రావణి ఆవేదన వ్యక్తం చేసింది. పనులు చేసుకునే తల్లిదండ్రులు సాయంత్రం ఇంటికి వచ్చి చూసుకునేసరికి పిల్లాడి వీపుపై వాతలు కనిపించడంతో లబోదిబోమన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు పిల్లల్ని దండించేటప్పుడు విద్యార్థుల వయసు ,శారీరక పరిస్థితి ను దృష్టిలో ఉంచుకోవాలని కన్నీటి పర్యంతమయ్యారు. అల్లారుముద్దుగా పెంచుకునే తమ పిల్లల్ని ఉపాధ్యాయురాలు ఇష్టం వచ్చినట్లు కొట్టడం పై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి ఫిర్యాదు చేస్తామని తెలిపారు

## ప్రతి రైతుకి యూనిక్ ఐడి తప్పనిసరి

**ఈ నెలాఖరులోగా ఫార్మర్ యూనిక్ ఐడి కోసం రైతు రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలి**

జి.కొండూరు/మైలవరం ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి):ప్రతి రైతుకి ఫార్మర్ యూనిక్ ఐడి తప్పనిసరి అని, ఫిబ్రవరి నెలాఖరి లోగా రైతు రిజిస్ట్రీలో రైతులు నమోదు చేసుకోవాలని జి.కొండూరు, మైలవరం మండలాల వ్యవసాయ అధికారులు కె.సిహెచ్. సూరిబాబు,కె. సంధ్యారాణి గురువారం ప్రకటన లో తెలిపారు.కేంద్ర ప్రయోజిత పథకాలు అమలు లో కీలకమైన యూనిక్ ఐడి కోసం ప్రతి రైతు రైతు రిజిస్టలో నమోదు చేసుకోవాలని తెలిపారు.జి.కొండూరు మండలంలో పిఎం కిసాన్ లబ్దిదారులు ఇంకా 1762 మంది నమోదు చేసుకోవల్సి ఉందని ఏవో సూరిబాబు పేర్కొన్నారు.ఇంకా యూనిక్ ఐడి నమోదు చేసుకోని రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కి లింక్ అయిన పోన్ నెంబర్ తో మీ సంబంధిత రైతు సేవా కేంద్రం నందు విఎఎ, వి హెచ్ ఎ లను సంప్రదించి నమోదు చేసుకోవాలని కోరారు. పీఎం కిసాన్ నిధులు, పెట్టుబడి సాయం, పంటల భీమా, ఎరువులు మరియు విత్తనాలపై రాయితీ, వ్యవసాయ పరికరాలు, డ్రోన్లు,బ్యాంకు రుణాలు, పంటలు అమ్మేటప్పుడు సౌలభ్యంగా ఉండేందు కు 11 అంకెలు గల ఫార్మర్ యూనిక్ ఐడి తప్పని స

**టి.డి.పి.విజయవాడ పార్లమెంటు అధికార ప్రతినిధిగా**

## నల్లమోల వెంకట శివరాం ప్రసాద్



పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 12( వార్త ప్రభ) విజయవాడ నగరంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గద్దె అనురాధ చేతుల మీదగా జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు గ్రామం కు చెందిన నల్లమూల వెంకట శివరాం ప్రసాద్ కు తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పార్లమెంటు అధికార ప్రతినిధి నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ కోసం పార్టీ కార్యకర్తల కోసం పడుతున్న శ్రమను కష్టాన్ని సూక్తిగా తీసుకొని మీ యొక్క సమయాన్ని పూర్తిస్థాయిలో తెలుగుదేశం పార్టీ కొరకు ఉపయోగించి 2029లో తెలుగుదేశం పార్టీని మళ్ళీ అధికారంలోనికి తీసుకురావటమే ధ్యేయంగా, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకు కృషి చేస్తానని ప్రజలు మరియు పార్టీకి మధ్య అనుసంధాన కర్తగా మీ వంతు బాధ్యతలు నిర్వహించాలని ఆశిస్తున్న అని తెలియజేశారు.ఈ సందర్భంగా నల్లమూల వెంకట శివరాం ప్రసాద్ మాట్లాడుతూ తనకిచ్చిన బాధ్యత, నాకు ఇచ్చిన పదవికి తన వంతుగా తెలుగుదేశం పార్టీకి మరియు నాయకులకు, కార్యకర్తలకు అండదండగా ఉండి పార్టీ విజయం కోసం కృషి చేస్తానని అన్నారు....

**సమ్మెకు ఏపీఎన్జీవో ఆత్మకూరు తాలూకా యూనిట్ మద్దతు**



అనుమసముద్రంపేట ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యోగ సంఘాలు గురువారం చేపట్టిన సార్వత్రిక సమ్మెకు ఆత్మకూరు తాలూకా ఏపీ ఎన్జీవో యూనిట్ మద్దతు తెలిపారు. అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమైక్య (ఏఐఎస్ జి ఈ ఎఫ్) పిలుపుమేరకు ఏపీ ఎన్జీవో ఆత్మకూరు తాలూకా యూనిట్ సమ్మెకు సంఘీభావంగా మధ్యాహ్నం భోజన విరామం సమయంలో సమ్మెకు మద్దతు తెలిపారు.ఈ మేరకు నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని వేతన సవరణ చేపట్టాలని పెండింగ్ బకాయిలను చెల్లించాలని సిపిఎస్ ఉద్యోగులకు మెమో 57 అమలు చేయాలని డిమాండ్ తో సమ్మెలో భాగంగా మద్దతు తెలుపుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఆత్మకూరు తాలూకా ఏపీ ఎన్జీవో యూనిట్ అధ్యక్షులు బి శైలజ కార్యదర్శి ఆర్ వెంకటసుబ్బయ్య ట్రెజరర్ సుప్రియ భాస్కర్ రెడ్డి ఆత్మకూరు తాలూకా ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ కాలనీలో సీసీ రోడ్ల పనుల పరిశీలన.

**- మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.**



ఎల్బీనగర్/వార్తప్రభ(ఫిబ్రవరి 12):హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. తన హయాంలో మంజూరు చేసిన నిధులతో చేపట్టిన పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పాత రహదారుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు శాశ్వత పరిష్కారం అందించేలా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

**శంకర్ నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించి న మాజీ కార్పొరేటర్.** హయత్‌నగర్ డివిజన్‌లోని శంకర్ నగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. తన హయాంలో మంజూరు చేసిన నిధులతో చేపట్టిన



ఈ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. శంకర్ నగర్‌ను అన్ని మౌలిక వసతులతో ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, స్థానికులు పాల్గొన్నారు.

## శ్వేత విప్లవానికి నాంది పలికిన కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని

హనుమాన్ జంక్షన్, పిబ్రవరి 12(వార్తాప్రభ)వీరవల్లి కృష్ణామిల్కు యూనియన్ కామధేను ఫ్యాక్టరీ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో గురువారం ఆధ్యాత్మిక గురువు చినజీయర్ స్వామి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.మన నేల మన ఆరోగ్యం భూ పరిరక్షణ.ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా సేంద్రీయ పద్ధతుల ద్వారా జన ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఆర్గానిక్ పద్ధతిలో పంటలు పండించే రైతులకు సహరిస్తమన్న కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అభినందనీయుడని జియ్యార్ స్వామి ప్రశంసించారు.జాతీయ పాడి రైతు అభివృద్ధి సంస్థ సహకారం తో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు.ఇది కృష్ణా మిల్క్ యూనియన్ చరిత్రలో సువర్ణ అధ్యాయం అని అన్నారు.శ్వేత విప్లవంలో కృష్ణా మిల్క్ యూనియన్ ఆదర్శంగా నిలిచిందని అన్నారు.మరో హరిత విప్లవం తీసుకురాబోతోందిడెయిరీ.. ఆగ్రో కార్యక్రమాలు రెంటిని యూనియన్ సమ్మిళతంగా చేయబోతోందిమన ప్రాంతాల్లో పండిన పంటలకు సరైన ధర వచ్చేలా చేసే బాధ్యతను కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు బాధ్యత వహిస్తారని అన్నారు.ఇది ఇతరులకు ఆదర్శం కావాలిఎరువులు పురుగుల మందులు వాడకుండా పండిస్తాం అంటున్న రైతులకు మార్కెటింగ్ భరోసాను కృష్ణామిల్క్ యూనియన్



ఇచ్చేందుకు ముందుకు వచ్చిందిఇలాంటి భరోసా ప్రభుత్వాలు ఇవ్వాలని అన్నారు.కానీ వారికి ఉండే ఇబ్బంది వారికి ఉందిపంట నాణ్యత ఆధారంగానే విలువ ఉంటుంది. మంచి ధర వస్తుందికృష్ణాజిల్లాలో ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమం ఇతర చోట్లకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.సేంద్రీయ వ్యవసాయ సాగుదారులతో చినజీయర్ స్వామి ప్రతిజ్ఞ చేయించారు.

# మధ్యాహ్న భోజనం తనిఖీ

**తనిఖీ చేసిన జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పచ్చిగోళ్ల కీర్తి**

**మధ్యాహ్న భోజన పథకంలో నిర్వహణ లోపం ఉన్నట్లు గుర్తింపు..కలెక్టర్లకు ఫిర్యాదు**





ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 12(వార్తా ప్రభ ప్రతినిధి): ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేస్తున్నారు ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పచ్చిగోళ్ళ కీర్తి.అందులో భాగంగా కొండపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో బాలికోన్నత తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు పూర్తి నాణ్యత లోపంతో, తక్కువ పరిమాణంలో భోజనాన్ని విద్యార్థులు అందిస్తున్నట్టు గుర్తించారు. విద్యార్థులను అడిగి నాణ్యత వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలికలు ఇళ్ల వద్ద నుండి భోజనం తెచ్చుకోవడం చూసి ప్రశ్నించారు. నాణ్యత లోపం వల్ల మధ్యాహ్న భోజనం తినకుండా ఇంటి వద్ద నుండి తెచ్చుకుంటున్నట్లు బాలికలు సమాధానం చెప్పారు. దీంతో నిర్వాహకులను నిలదీశారు కీర్తి. ఇదిలా ఉండగా తనిఖీలలో అనుమానం రావడంతో బుధవారం రాత్రి భోజన పథక నిర్వాహకురాలు ఇంటిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీలలో నిర్వాహకురాలి ఇంట్లో బస్తాల బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ఈ వ్యవహారం పై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి శా ఫిర్యాదు చేశారు. పూర్తి విచారణ అనంతరం నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని కీర్తి తెలిపారు.

## ఇబ్రహీంపట్నంలో సమ్మె విజయవంతం





ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 12 (వార్తా ప్రభ ప్రతినిధి): కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. కొండపల్లి పారిశ్రామికవాడలో, ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో సీఐటీయూ ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ర్యాలీలు నిర్వహించారు. పని గంటల పెంపునకు వ్యతిరేకంగా, స్కీం వర్కర్స్, కాంట్రాక్టు వర్కర్స్, మున్సిపల్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని నినదించారు. ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో అనుబంధ సంఘాల కార్మికులు ఇబ్రహీంపట్నంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి కొప్పుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఆర్టీసీ డిపోలో నిరసన** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలకు నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో ఉద్యోగులు గురువారం ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. డిపో సెక్రటరీ పి.శ్రీనివాసరావు, డిపో ప్రెసిడెంట్ బి.వి.ఆంజనేయులు, డిపో ట్రెజరర్ వి.ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ బి.ఎన్.రావు, మూర్తి, అహ్మద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఈరోజు సరూర్నగర్ డివిజన్లో 3 గంటల పవర్ కట్.

**ఎల్బీనగర్/వార్తాప్రభ(ఫిబ్రవరి 12):** సరూర్ నగర్ డివిజన్‌లో 11కేవీ లైన్



మెయింటెనెన్స్ పనుల కారణంగా ఇవాళ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిఇ ఫరహత్ అలీ అధికారులు తెలిపారు .వివరాలు:-మ ధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు11కేవీ కోహెడా ఫీడర్ పరిధిలోని సదాశివ కాలనీ, బ్యాంక్ కాలనీ, బాలిజాగూడ రోడ్, శిల్పి కాలనీ మరియు పరిసర ప్రాంతాల్లో పవర్ కట్ ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని డిఈ విజ్ఞప్తి చేశారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి సేవలో తెలంగాణ రాష్ట్ర మాజీ డీజీపీ జితేందర్ దంపతులు.



మోపిదేవి: ఫిబ్రవరి 12(వార్తాప్రభ ప్రతినిధి)కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, మోపిదేవి గ్రామంలో కొలువుతీరిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర మాజీ డీజీపీ జితేందర్ దంపతులు దర్శించుకుని సర్ప దోష నివారణ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ సూపర్డెంట్ అచ్యుత మధుసూదన్ రావు వీరికి స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలు అందించారు.చల్లపల్లి సిఐ ఈశ్వరరావు, మోపిదేవి ఎస్ఐ , సిబ్బంది విశ్రాంత డిజిపి వెంట ఉన్నారు.

## పోలీసు అధికారులు వార్షిక మొబిలైజేషన్ ఫైరింగ్ ప్రాక్టీస్.



మచిలీపట్నం ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఏఆర్ పోలీస్ అధికారులకు, సిబ్బందికి నిర్వహిస్తున్న వార్షిక మొబిలైజేషన్లో భాగంగా గురువారం మంగినపూడి బీచ్ వద్దగల ఫైరింగ్ రేంజ్ నందు జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. పోలీసులు తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పూర్తి స్థాయి పరిజ్ఞానం పెంపొందించుకోవాలని ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ బి. సత్యనారాయణ తెలిపారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వార్షిక మొబిలైజేషన్ ఫైరింగ్ సాధన ప్రక్రియలో భాగంగా నిర్వహించిన వార్షిక ఫైరింగ్ లో అక్కడ జరుగుతున్న ఫైరింగ్ ప్రక్రియను పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఫైరింగ్ సాధన ప్రక్రియలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేస్తున్న అధికారుల్లో ఉత్సాహం, మనోధైర్యాన్ని నింపారు. ఈ ఫైరింగ్‌లో ప్రతి అధికారి, సిబ్బంది తప్పనిసరిగా పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలని, ఫైరింగ్‌కు సంబంధించి ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఫైరింగ్ రేంజ్‌లో క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యత వహిస్తుందని, ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు అత్యంత జాగ్రత్తగా, ఏకాగ్రతతో ఫైరింగ్ చేయాలన్నారు. ప్రతి ఒక్క బుల్లెట్ లక్ష్యాన్ని ఖచ్చితంగా చేదించే నైపుణ్యం పొందాలని సూచించారు. కొత్తగా వచ్చిన ఆయుధాలపై పూర్తి స్థాయి తర్ఫీదు పొందుతూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల, ప్రభుత్వ ఆస్తుల, ధన ప్రాణాల రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు అత్యంత కీలకమని, అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి జిల్లా పోలీసు శాఖ ఉన్నతి సాధనలో ఎల్లప్పుడూ ముందడుగు వేయాలని సూచించారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**సిఐటియు నాయకుల డిమాండ్**




కూకట్‌పల్లి, ఫిబ్రవరి 12(వార్తాప్రభ): దేశవ్యాప్తంగా నిర్వహించిన సమ్మె కార్యక్రమంలో భాగంగా సిఐటియు నాయకుడు జే. వెంకటేష్ ఆధ్వర్యంలో మీసేవ ఉద్యోగులు కూకట్‌పల్లి నుండి ఇందిరాపార్క్ వరకు ర్యాలీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సిఐటియు నాయకుడు ఆర్. సురేష్ మాట్లాడుతూ, కార్మికులకు కనీస వేతనాన్ని రూ.26,000గా నిర్ణయించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేరియబుల్ డియర్నెస్ అలవెన్స్ (వీడిఎ) అమలు చేయాలని కోరారు.అదనంగా ప్రతి సంవత్సరం మీసేవ సిబ్బందికి వార్షిక బోనస్ లేదా ఇన్సెంటివ్ ఇవ్వాలని, ఖాళీ ఉన్న పోస్టులను భర్తీ చేస్తూ అదనపు సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు.అలాగే, మీసేవ ఉద్యోగులకు రూ.10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని తక్షణమే అమలు చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆర్. సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్, జనరల్ సెక్రటరీ ఎడ్ల కవిత, బాలకృష్ణ, సిఐటియు నాయకులు మరియు మీసేవ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**అయ్యప్ప స్వామి ఆలయానికి1, 00,116 /రూపాయలు**

## విరాళం అందించిన నండూరి జయంతి



హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 12 (వార్తాప్రభ) బాపులపాడు గ్రామంలో నూతనంగా నిర్మితమవుతున్న అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నిర్మాణమునకు బాపులపాడు గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు నండూరి ప్రసాద్ జ్ఞాపకార్థం వారి భార్య జయంతి, వారి కుమారుడు సాయి కృష్ణ, వేణుగోపాల్-శ్రీమతి అనూష 1, 00,116 /రూపాయలు . (అక్షరాల ఒక్క లక్ష నూట పదహారు రూపాయలు)విరాళంగా అందించినారు. వారిని వారి కుటుంబాన్ని ఈ హరిహరసత అయ్యప్ప స్వామి వారు ఎల్లవేళలా రక్షిస్తూ ఉండాలని కోరుకుంటూ ఆలయ కమిటీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# 51 ఏళ్ల వృద్ధుడికి అరుదైన శస్త్ర చికిత్స చేసిన డాక్టర్ రామకృష్ణారావు.



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 12(వార్తాప్రభ):**కూకట్ పల్లి లోని కేపి. హెచ్.బి కాలనీలో ఆర్కె లండన్ కొలొరెక్టల్ & గ్యాస్ట్రో సెంటర్ లో డాక్టర్ రామకృష్ణారావు 51 ఏళ్ల వృద్ధుడికి అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. తాండూరుకు చెందిన 51 ఏళ్ల వృద్ధుడు కడుపునొప్పి సమస్యతో డాక్టర్ వద్దకు రాగా పరిశీలించిన డాక్టర్ రామకృష్ణారావు చిన్న పేగు మడత పడిందని గమనించి వెంటనే చికిత్స చేయడం ప్రారంభించారు. దీనిలో భాగంగా చిన్న పేగు మడత పడడంతో అతి క్లిష్టతరమైన చిమేరా ఆపరేషన్ నిర్వహించి పూర్తిస్థాయిలో రోగి కోలుకునేలా వైద్యం అందించారు.దేశ చరిత్రలోనే కాకుండా ప్రపంచ చరిత్రలో కూడా ఎక్కడ మూడు రోజుల్లో రోగి కోల్కొని రోజువారి జీవితం గడిపేలా చేయడం జరిగిందని ఈ సందర్భంగా వెల్లడించారు. రోగులు ఆసుపత్రికి వచ్చినప్పుడు వారికి వైద్యం కంటే ముందు భరోసానివ్వాలని తద్వారా వారికి చికిత్స చేయడం సులభతరం అవుతుందని వెల్లడించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులకు ప్రత్యేకంగా డాక్టర్ రామకృష్ణారావుకు రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేటీఆర్ ను కలిసిన కార్పొరేటర్ రోజాదేవి రంగారావు



**కూకట్ పల్లి,ఫిబ్రవరి 12(వార్తాప్రభ):** వివేకానంద నగర్ డివిజన్‌కు చెందిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వివేకానంద నగర్ డివిజన్ నుంచి బిఆర్ఎస్ పార్టీ తరపున కార్పొరేటర్ టికెట్ ఇచ్చి గెలిపించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు కూకట్ పల్లి శాసనసభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాధవరం కృష్ణారావుతో కలిసి కేటీఆర్‌ను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా రోజా దేవి మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల కాలంలో వివేకానంద నగర్ డివిజన్ అభివృద్ధికి సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు మరియు ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగలిగామని పేర్కొన్నారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో ముందుండి పనిచేస్తానని రోజా దేవి తెలిపారు.

# సైబరాబాద్ కమిషనరేట్ వార్షికోత్సవ వేడుకలు.



**కూకట్ పల్లి,ఫిబ్రవరి 12(వార్తాప్రభ)** సైబరాబాద్ కమిషనర్ ఏర్పడి 24వ సంవత్సర సందర్భంగా కూకట్పల్లి పోలీస్ ఇన్స్పెక్టర్ కె.వి సుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఏసిపి నరేష్ రెడ్డి జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పిల్లలకు పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా ఏ సీ పి నరేష్ రెడ్డి మాట్లాడుతూ సైబరాబాద్ ఏర్పడి 24 సంవత్సర సందర్భంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని శాంతిభద్రతల విషయంలో ట్రాఫిక్ సమస్యలు గానీ ప్రజలకు ఎల్లప్పుడూ పోలీస్ అధికారులు సేవలు అందిస్తున్నారు ప్రజా అవసరాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్య పరిష్కరించడానికి శ్రేయ శక్తుల కృషి చేస్తున్నారు అని తెలిపారు.కె వి సుబ్బారావు సిఐ మాట్లాడుతూ ఏ సి పి నరేష్ రెడ్డి కి మరి పోలీస్ సిబ్బందికి ఇక్కడికి విచ్చేసిన పెద్దలకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఏసీ పి నరేష్ రెడ్డి కి సీఐ కెవి సుబ్బారావు కి శాలువాతో సన్మానం చేసి కేకు తినిపియడం జరిగింది కూకట్పల్లి పోలీసు అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తూ అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు రామకృష్ణ,చంద్రశేఖర్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 201 కేబినెట్ సెక్రటరీ గా కొప్పినీడి ప్రమాణ స్వీకారం...



**కృత్తివెన్ను, ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 201 కేబినెట్ పదవీ ప్రమాణ స్వీకారం కార్య క్రమం నిన్న డాక్టర్ సి ఎస్ ఎన్ కళాశాల సెమినార్ హాల్ నందు ఘనంగా జరిగింది. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ క్యాబినెట్ సెక్రటరీ గా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.తనపై నమ్మకముంచి ఇంత పెద్ద బాధ్యతలు అప్పగించిన డిస్ట్రిక్ట్ 201 గవర్నర్ వాకర్ వడుపు గోపి కి సూర్య ప్రకాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ "నడువు – నడిపించు" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఉదయం 45 నిమిషాలు తప్పని సరిగా నడవాలి అని,అలాగే వాకింగ్ పట్ల ప్రజలలో అవగాహన కల్పించడం, సేవా కార్య క్రమాలు అనగా గ్రామాలను దత్తత తీసుకుని వాటిని అభివృద్ధి పరచడం, హెల్త్ క్యాంప్ లు నిర్వహించాలని, ప్లాస్టిక్స్ ను నిషేధించడం, నడక క్లబ్ లు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు టి వి వి ప్రసాదు,జె.ప్రసాద్, రాజమోహన్,చంద్ర మోహన్,వీరాస్వామి,ఆదినారాయణ,పురుషోత్తం,రామకృష్ణ, ఏడుకొండలు,రంగనాయకులు, వెంకట్,పట్టాభి, ఎలిజబెత్,ప్రభ, రేఖ, దుర్గా జ్యోతి, త్రివేణి,కరుణానిధి మరియు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# తైక్వాండోలో ఆదిత్య విద్యార్థినికి బంగారు పతకం



**కాకినాడ, ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక ఆదిత్య స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ బీసీఏ మొదటి సంవత్సరం చదువుతున్న కె. భువన సాయి కృష్ణవేణి అన్నవరం సత్యదేవ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తైక్వాండో 57 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించి నేషనల్ లెవెల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి బ్యూలా తెలిపారు.ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకాడమిక్ డైరెక్టర్ బిఈవిఎల్ నాయుడు, మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా ముందంజలో ఉన్నారని, దానికి ఈ పతకమే ఒక నిర్వచనమన్నారు. విద్యార్థులు అన్ని విభాగాల్లో ముందంజలో ఉండాలని తెలియజేశారు.బంగారు పతకం సాధించి నేషనల్ లెవెల్ పోటీలకు ఎంపికవడంపై కె. భువన సాయి కృష్ణవేణిని ఆదిత్య విద్యాసంస్థల సెక్రెటరీ ఎన్.సుగుణ, విద్యాసంస్థల చైర్మన్ ఎన్. శేషారెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి. సత్య, తల్లితండ్రులు కె. సురేష్, సురేఖ, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# హెల్మెంట్ ప్రాణాలను రక్షిస్తుంది

**వెస్ట్ జోన్ ఏసిపి దుర్గారావు**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 12(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు ఐపీఎస్ మరియు ట్రాఫిక్ డిసిపి షరీనా బేగం ఐపీఎస్ ఆదేశాల తో డి సి పి గుణ్ణం రామకృష్ణ పర్యవేక్షణలో ఏసిపి లు రామచంద్రరావు, దుర్గారావు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుంటుపల్లి ,కొండపల్లి, మూలపాడు, కేతనకొండ గ్రామాల్లో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీబీ దుర్గారావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో హెల్మెట్ లేకపోవడంతో చాలామంది అక్కడికక్కడే మృతిచెందిన, గాయాలైన సందర్భాలు నిత్యం చూస్తూనే ఉన్నాం. చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. అవగాహన లేని వాహనదారుల నిర్లక్ష్యం ధోరణి కారణంగా ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే రోడ్డు ప్రమాదాల విషయంలో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉండదని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నప్పటికీ గమ్యానికి త్వరగా చేరుకోవాలనే ఆతృతతో హెల్మెట్ వాడకాన్ని విస్మరిస్తున్నారు.హెల్మెట్ వినియోగంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాం. ప్రయోజనాలపై అవగాహన కల్పించడం జరిగింది. రేపటి నుండి హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు. ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు ఉండదు. విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తాం. వాహనదారులు ఇప్పటికైనా స్పందించి హెల్మెట్ వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి కూడా వివరించడం జరిగింది.కార్యక్రమంలో సి ఐ లు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మీడియా అక్రిడిటేషన్లకు ఎవరికి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు: కలెక్టరు షాన్మోహన్

**కాకినాడ, ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మీడియా అక్రిడిటేషన్ కార్డులు పొందుటకు జర్నలిస్టులు ఎవరికీ డబ్బులు చెల్లించనవసరం లేదని, అర్హతలు కలిగిన వారు అవసరమైన పత్రాలతో తనను నేరుగా కలిసి ధరఖాస్తులు అందజేయవచ్చునని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు.కాకినాడ జిల్లాలో ఇప్పటి వరకూ 489 మంది జర్నలిస్టులకు 2026-2027 ద్వైవార్షిక కాలానికి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదించిందని, అక్రిడిటేషన్లు జారీ చేసిన జర్నలిస్టుల జాబితాను కలెక్టరు కార్యాలయంలోని నోటీసు బోర్డులో పారదర్శకంగా ప్రదర్శిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ జాబితాలోని జర్నలిస్టులు, ఇంకా ధరఖాస్తు చేసుకోనే జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం మీడియా సంస్థలకు గానీ, మీడియా సంఘాలకు గానీ, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు గానీ, సమాచార శాఖ అధికారులు,సిబ్బంది గానీ, లేదా మరే మీడియేటర్లకు గానీ ఎవరికీ ఎటువంటి సొమ్ము చెల్లించనవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేసారు. జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాల కొరకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ మీడియా అక్రిడిటేషన్ కార్డులు జారీకి జర్నలిస్టుల అర్హతే ప్రమాణికమని, దళారులకు డబ్బులు చెల్లించి నష్టపోవద్దని ఆయన జర్నలిస్టులకు సూచించారు.సంస్థలు, సంఘాలు,అధికారులు, సిబ్బంది ఎవరైనా అక్రిడిటేషన్లు జారీ చేసేందుకు డబ్బులు డిమాండు చేస్తే బాధితులు తన దృష్టికి తెవాలని,అటువంటి చర్యలకు పాల్పడిన సంస్థలు,సంఘాలను బ్లాక్ లిస్టు చేస్తామని, దళారులు, అధికారులు,సిబ్బందిపై కఠిన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

# బాల రాజుల బాబు ఆలయం వద్ద మహా అన్నదానం

**బాల రాజు పేటలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**

**కిర్లంపూడి, ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరం పంచాయతీ పరిధిలో ఉన్న బాల రాజుపేటలో కర్రి కృష్ణ వ్యవసాయ క్షేత్రంలో వెలిసిన బాల రాజుల బాబు ఆలయం వద్ద బాల రాజుల బాబు పండుగ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలతో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బుధవారం నాడు భక్తిశ్రద్ధలతో ఏకాహం నిర్వహించి,గురువారం సుమారు 2 వేల మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు మాట్లాడుతూ బాల రాజుల పండుగ ఘనంగా నిర్వహించిన కర్రి కృష్ణను,కమిటీ సభ్యులను అభినందించారు.కమిటీ సభ్యులు కంచి నాగేశ్వరరావు,సరిసే రాంబాబు,వేగి శ్రీను తదితరులు మాట్లాడుతూ కేజీ బియ్యం నుండి మొదలైన అన్న సంతర్పణ నేడు సుమారు 2 వేల మందికి పైగా అన్నదాన కార్యక్రమం చేయగలుగుతున్నామంటే బాల రాజుల బాబు కటాక్షంతోనే అని అన్నారు.తమను కంటికి రెప్పలా కాపాడుకునే బాలరాజులు బాబు పండుగ ప్రతి ఏటా రెట్టించినా ఉత్సాహంతో చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.బాల రాజుల బాబు కృపతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

# శారదా నగర్‌లో సీనియర్ సిటిజన్స్ కోసం ఆఫీస్ కాబిన్ ప్రారంభం.

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే జేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.**





**ఎల్బీనగర్/వార్తాప్రభ(ఫిబ్రవరి 12):** హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని శారదా నగర్ కమ్యూనిటీలో సీనియర్ సిటిజన్స్ సభ్యుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆఫీస్ కాబిన్‌ను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ ...సీనియర్ సిటిజన్స్ సమాజానికి మార్గదర్శకులని, వారి అనుభవాలు యువతకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. వృద్ధులు సమావేశాలు నిర్వహించు కునేందుకు, సమస్యలు చర్చించుకునే ందుకు ఈ కాబిన్ ఉపయోగపడుతుందని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి మరిన్ని సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని నాయకులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు, సీనియర్ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు..

## "కమ్యూనిటీ కనెక్ట్" కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకం

# కమిషనర్ డా,ఎం.రమేష్




**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 12 (వార్తాప్రభ):**సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీపీ డా.ఎం. రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.పోలీస్ అధికారులు,సిబ్బందికి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... 2003లో స్థాపితమైన సైబరాబాద్ కమిషనరేట్ దేశంలోనే ఆధునిక అర్బన్ పోలీసింగ్‌కు ఆదర్శంగా నిలిచిందన్నారు.తొలి సీపీగా ఎం.మహేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన విషయాన్ని గుర్తుచేస్తూ,23 ఏళ్ల ప్రస్థానంలో పోలీసుల కృషి ప్రాంత అభివృద్ధికి బలమైన పునాది అయిందన్నారు.ప్రజాసేవకు మరింత అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.టెక్నాలజీతో ముందంజకమాండ్ కంట్రోల్ సిస్టమ్స్,సైబర్ క్రైమ్ దర్యాప్తులు,ట్రాఫిక్ నిర్వహణ,పబ్లిక్--ప్రైవేట్ భాగస్వామ్యాలతో సైబరాబాద్ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందన్నారు.ఐటీ,ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్,ఫార్మా,రియల్ ఎస్టేట్ రంగాల వృద్ధికి భద్రతే పునాది అని స్పష్టం చేశారు.సవాళ్లు -- సమర్థ సమాధానాలుసైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాలు ప్రధాన సవాళ్లని పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా భద్రతా వ్యవస్థ బలోపేతం చేస్తున్నామన్నారు. వలస కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. 'కమ్యూనిటీ కనెక్ట్' కార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకమవుతున్నామని చెప్పారు.సామాజిక బాధ్యతలోనూ ముందుండిసీపీ కార్యాలయంలో మొక్కలు నాటడం,పోలీస్ జాగిలాల గౌరవ వందనం, రక్తదాన శిబిరం నిర్వహించారు.నార్సింగి సైకిల్ ట్రాక్‌పై ప్రజలతో కలిసి సైక్లింగ్ చేపట్టారు.కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో జెండా ఆవిష్కరణలు జరిగాయి. బాచుపల్లి,రాయదుర్గం,జీడిమెట్ల, మేడ్చల్ ప్రాంతాల్లో పుస్తకాల పంపిణీ,పండ్ల పంపిణీ,అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మియాపూర్,రామచంద్రాపురం ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించిన వాహనదారులకు గులాబీలు, చాక్లెట్లు అందజేసి అభినందించారు.కమిషనరేట్ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలతో 24వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది.

# సరవేగంగా జరుగుతున్న మహాశివరాత్రి ఏర్పాట్లు





**కృత్తివెన్ను ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృత్తివెన్ను మండలంలో గుడిదిబ్బ గ్రామంలో వేంచేసియున్న శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి మహా శివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన పనులు సరవేగంగా జరుగుతున్నాయి ఆలయ ప్రాంగణమంతా సర్వాంగ సుందరంగా ముస్తాబవుతుంది ఈనెల 14వ తారీకు నుండి 18 వ తారీఖు వరకు మహాశివరాత్రి ఉత్సవాలను వైభవంగా జరిపించేందుకు అన్ని ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణ అధికారి సింగనపల్లి శ్రీనివాస్. దేవస్థాన చైర్మన్ చేకూరి వెంకట్రావు. పర్యవేక్షణలో జిల్లా స్థాయి నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండ జాతీయ రహదారిని అనుకుని స్వామివారి ఆలయం వరకు రోడ్డు ఇరువైపులా మార్జిన్లు శు భ్రపరిచి, మరమ్మత్తులు జరిపారు, ఆలయాన్ని అందమైన రంగులతో,చలువ పందిళ్ళు, మిరమిడ్లు గొలిపే విద్యుత్ కాంతులతో. సిద్ధం చేశారు 14వ తారీఖున అంకురార్పణ. విఘ్నేశ్వర పూజ, 15వ తారీఖున స్వామి వారి కళ్యాణం, 16 తారీకు రాత్రి తెప్పోత్సవం, 17 న స్వామివారి రథోత్సవం, 18 వ తారీఖున పవళింపు సేవలు. జరుగుతాయని ఈ కార్యక్రమాలను పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి మహాశివరాత్రి ఉత్సవాలను ప్రారంభిస్తారని తెలిపారు

# బాపులపాడు గ్రామంలోకార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె విజయవంతం




**హనుమాన్ జంక్షన్ ఫిబ్రవరి12(వార్తాప్రభ)**బాపు లపాడు మండలం లో ఈరోజు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె విజయవంతంగా జరిగింది. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు, అబ్దుల్ బారి, రాజనాల సురేష్, మధు, బర్రె లెనిన్,వ్యవసాయ కార్మిక సంఘం, నాయకులు, సిఐటియు నాయకులు నల్లి ఆంజనేయులు, ఆశ వర్కర్లు అంగన్వాడి సిబ్బంది, తదితరులు ఈ సమ్మె కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 225 మందికి రూ.2.25 కోట్ల కల్యాణ లక్ష్మీ-షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ.

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మరియు గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి.**



**ఎల్బీనగర్/వార్తాప్రభ(ఫిబ్రవరి 12):**అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి 225 మంది లబ్ధిదారులకు రూ.2,25,26,100 విలువైన కల్యాణ లక్ష్మీ--షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు చేరేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మరింత వేగంగా చెక్కులు అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఎం.ఆర్.ఓ సుదర్శన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కర చారి, మాజీ జడ్పీటీసీ బింగి దాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా సమ్మె....




**గుడ్లవల్లేరు:ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ గురు వారం సమ్మె నిర్వహిం చబడిందని గుడివాడ బ్యాంకు ఉద్యోగుల లోకల్ కో--ఆర్డినేషన్ కమిటీ కార్యదర్శి చిలుముల అభయ ఆంజనేయ స్వామి తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని ఆయన అన్నారు. బ్యాంకుల్లో తగినంత నియామకాలు చేపట్టాలన్నారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాలను రద్దు చేయాలన్నారు. నేషనల్ పెన్షన్ సిస్టమ్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. కార్పొరేట్ రుణ బకాయిలను కఠిన చర్యల ద్వారా వసూలు చేయాలన్నారు. కార్మిక హక్కులను పరిరక్షించి, ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాలని కోరారు. సమ్మె సందర్భంగా ఉద్యోగులు సమావేశమై ప్రభుత్వ విధానాలపై తమ గట్టి నిరసన వ్యక్తం చేశారు. నాయకులు ప్రసంగిస్తూ కార్మిక వర్గ హక్కుల సాధన వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సమ్మె శాంతియుతంగా జరిగి ఉద్యోగుల నుండి ఉత్సాహభరితమైన స్పందన లభించింది.

## గుడివాడ ఇంజినీరింగ్ కళాశాలలోఎలక్ట్రానిక్స్ రంగంలో అవకాశాలపై అవగాహన



**గుడివాడ :ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వీ.కే.ఆర్ అండ్ వీ.ఎన్.బి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఏలూరు ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డా. బి.రాజా రావు ఇటీవలి కాలంలో ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ రంగంలోని అభివృద్ధులు -పరిశ్రమ ధోరణులు మరియు అవకాశాలు అను అంశంపై బీ.టెక్ విద్యార్థులకు అతిధి ఉపన్యాసం చేశారు. ఇటీవలి కాలంలో ఈసీఈ రంగంలో చోటు చేసుకుంటున్న ఆధునిక సాంకేతిక పరిణామాలు, 5+ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విఎల్ ఎస్ఐ డిజైన్, ఎంబెడెడ్ సిస్టమ్స్, రోబోటిక్స్ వంటి విభాగాల్లో పెరుగుతున్న పరిశ్రమ అవకాశాల గురించి వివరించారు. అలాగే పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు అభివృద్ధి చేసుకోవాల్సిన నైపుణ్యాలు, ప్రాజెక్టుల ప్రాముఖ్యత, ఇంటర్న్‌షిప్‌లు మరియు పరిశోధన అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరి కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య డైరెక్టర్ బి. కళ్యాణ్ కుమార్, ప్రిన్సిపాల్ డా. ఎస్.హెచ్.వి. ప్రసాదరావు ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి నాగు ఇంచార్జ్ హెచ్.ఓ.డి డా.జి.మురళి కృష్ణ ప్రోగ్రామ్ కన్వీనర్లు గుత్తా రాజేంద్ర పి.నవీన్ త్రినాధ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకినాడ వాసికి జాతీయ స్థాయి గుర్తింపు

**కుమారి జి.ఆర్.ఏ.స్రవంతికి అతి విశిష్ట రైల్ సేవా పురస్కార్**



**కాకినాడ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ గాంధీనగర్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది గరిమెళ్ళ వీర రాఘవ శర్మ కుమార్తె, కుమారి జి.ఆర్.ఏ.స్రవంతి జాతీయ స్థాయిలో మెరిశారు. దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ లో జూనియర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఆమెకు ప్రతిష్ఠాత్మకమైన 70వ అతి విశిష్ట రైల్ సేవా పురస్కార్ – 2025 లభించింది.

**ముఖ్యాంశాలు:**పురస్కార ప్రధానం: 2026 జనవరి 9న ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు.లిలి ?సాంకేతిక నైపుణ్యం: కోచ్ మెయింటెనెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (సిఎంఎంఎస్) అమలులో ఆమె చూపిన ప్రతిభ అసాధారణమైనది. డేటా అప్‌డేషన్,ఆస్తుల నిర్వహణ, సిఆర్ఐఎస్ సంస్థతో సమన్వయంలో ఆమె కీలక పాత్ర పోషించారు.

**డిజిటల్ విప్లవం**: జీపిఎస్ ఆధారిత లినెన్ మేనేజ్‌మెంట్,ఎఫ్ఇ సాఫ్ట్‌వేర్ వంటి అధునాతన సాంకేతికతలను ప్రవేశపెట్టి,రైల్వే భద్రత మరియు సామర్థ్యాన్ని పెంచడంలో స్రవంతి విశేష కృషి చేశారు.రైల్వే వ్యవస్థలో అత్యుత్తమ సేవలందించినందుకు గాను ఆమెకు దక్కిన ఈ గౌరవం దక్షిణ మధ్య రైల్వేకే కాకుండా తెలుగు రాష్ట్రాలకు గర్వకారణం.

## డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమం విజయవంతం చేయాలి



**తిరువూరు, :ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సిపి ఆదేశాలతో జరిగే తిరువూరు డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమం విజయవంతం చేయాలని మహిళా ఎమెస్కేలతో సమావేశం నిర్వహించిన ఎస్సై శాతకర్ణి పేర్కొన్నారు.వారు సమావేశంలో మాట్లాడుతూ డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ జిల్లా మొత్తం తిరుగుతూ దానిలో భాగంగా ఈనెల 15 16 17 తారీకులలో తిరువూరు వస్తున్న పోలీస్ అధికారులకు ఘన స్వాగతం పలకాలన్నారు. ముఖ్యంగా మూడు రోజులు పట్టణంలో జరిగే డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమంలో యువకులను మత్తు పదార్థాల నుండి కాపాడటానికి సమాజాన్ని నాశనం చేసే మత్తుపదార్థాలను నేటి యువకులు అలవాటు కాకుండా డ్రగ్స్ వాడటం ద్వారా జరిగే నష్టాలను వివరించి నేటి సమాజం కాపాడుకునే బాధ్యత తీసుకోవాలని జరిగే ఈ కార్యక్రమాన్ని అందరం కలిసికట్టుగా విజయవంతం చేయాలని మహిళ ఎమ్మెస్కే లకు తెలియజేశారు

## షిరిడి సాయి సేవ మందిర్ లో అన్న ప్రసాద వితరణ



**విస్సన్నపేట ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో శ్రీ షిరిడి సాయి మందిరం ఆధ్వర్యంలో భక్తులకు దాతల సహకారంతో 200 మందికి అన్నప్రసాద వితరణ అందించినట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఉమా రామకృష్ణారెడ్డి స్వాతీ దంపతులు, ధారా శ్రీనివాసరావు శ్రీదేవి దంపతులు రామకృష్ణ ఇందుమతి గుర్రం డింపుల్ ఐశ్వర్య తదితర భక్తుల సంయుక్త సహకారంతో కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు.

# గవర్నర్ ప్రసంగం 'విజన్ 2047'కు మార్గదర్శకం

**- అసెంబ్లీలో యార్లగడ్డ వెంకట్రావ్**



**అమరావతి, ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అసెంబ్లీ లో రెండో రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ అసెంబ్లీలో కీలక ప్రసంగం చేశారు. గవర్నర్ ప్రసంగం కేవలం ఒక ప్రకటన కాదని, అది 'విజన్ 2047' దిశగా రాష్ట్రం సాగాల్సిన స్పష్టమైన మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో నెలకొన్న అంధకారం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కిస్తూ, కేవలం 20 నెలల్లోనే రూ.4,498 కోట్ల విద్యుత్ బకాయిలను చెల్లించడంతో పాటు విద్యుత్ ఛార్జీలను తగ్గించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్రానికి 13.25 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 16 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా అడుగులు పడుతున్నాయని వివరించారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి వంటి మూడు ప్రధాన అభివృద్ధి కారిడార్ల ద్వారా రాష్ట్ర ప్రగతిని పరుగులు తీయిస్తున్నామని, అమరావతిని శాశ్వత రాజధానిగా పునరుద్ధరించడమే కాకుండా పోలవరం పనులను వేగవంతం చేశామని గుర్తుచేశారు. పారిశ్రామిక రంగంలో 8.74 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని, అలాగే ప్రతి నియోజకవర్గంలో మీవీజు పార్కుల ఏర్పాటు జరుగుతోందని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, క్వాంటం వ్యాలీ, ॰ॱॱ× మరియు డ్రోన్ స్కిల్ సెంటర్ల ఏర్పాటు భవిష్యత్తు అవసరాలకు నిదర్శనమని వెంకట్రావ్ కొనియాడారు. గతంలో వివాదాస్పదమైన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భరోసా కల్పించామని, శాంతిభద్రతల పరిరక్షణ ద్వారా పెట్టుబడిదారులలో నమ్మకాన్ని పెంచామని ఆయన చెప్పారు. మొత్తానికి ఈ ప్రభుత్వం సంక్షేమంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టిస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఆయన తన ప్రసంగంలో స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలనలోని అనిశ్చితికి తెరదించుతూ, ప్రస్తుత ప్రభుత్వం స్థిరత్వం మరియు అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తోందని గత ప్రభుత్వ హయాంలో ఆడంబరపు ప్రకటనలు తప్ప, ఆచరణలో లోపాలు స్పష్టంగా కనిపించేవని విమర్శించారు. ముఖ్యంగా ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందక ఇబ్బంది పడటం, విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సింది పోయి ఉపాధ్యాయులను బోధనేతర పనులకు పరిమితం చేయడం వంటి చర్యలు రాష్ట్ర ప్రగతిని కుంటుపరిచాయని మండిపడ్డారు. గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన 18 మెడికల్ కాలేజీలు నిధుల కొరతతో మధ్యలోనే నిలిచిపోగా, అభివృద్ధి పనుల కంటే సలహాదారుల వ్యవస్థకే వందల కోట్లు ఖర్చు చేయడం విమర్శలకు దారితీసిందని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు విషయంలో జరిగిన జాప్యం వల్ల ప్రాజెక్టు వ్యయం రెట్టింపు అయ్యే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ఆలస్యమైతే అయ్యే నష్టాన్ని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి గుర్తించకపోవడం రాష్ట్రానికి తీరని లోటుగా మారిందన్నారు. అయితే, నేడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని ప్రభుత్వ నిర్ణయాల్లో స్పష్టత, అమలులో వేగం కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. ప్రజల అవసరాలకు తగ్గట్లుగా అభివృద్ధి, ఉపాధి కల్పన మరియు బాధ్యతాయుతమైన పాలనను అందిస్తూ ప్రజల్లో కోల్పోయిన నమ్మకాన్ని ఈ ప్రభుత్వం తిరిగి సంపాదిస్తోందన్నారు. ప్రస్తుత బడ్జెట్ సైతం ఇదే అభివృద్ధి దిశగా రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని ఎమ్మెల్యే యార్లగడ్డ పేర్కొన్నారు.

# కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

● లేబర్ కోడ్ లను రద్దు చేయాలి - సీఐటియు ● కేంద్ర నియంతృత్వ పాలన నశించాలి




**రెడ్డిగూడెం ఫిబ్రవరి 12,(వార్తాప్రభ ప్రతినిధి )** కార్మిక చట్టాలు రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధట కల్పించాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డుని పునరుద్ధరించాలని కార్మిక ఒ కర్షక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మె లో భాగంగా రెడ్డిగూడెం మండలంలో కార్మికులు గురువారం నాడు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు . అమర్ భవన్ నుంచి పెట్రోల్ బంక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా రైతుసంఘం నాయకులు ఎం.మాధవరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ పాలనతో కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి, వాటి స్థానాలలో పని గంటలు పెంచుతూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకుని రావడం వలన ఎటువంటి హక్కులు లేకుండా పోతున్నాయని అన్నారు. ఈ లేబర్ కోడ్ లను వెంటనే వెనక్కి తీసుకొని వారు డిమాండ్ చేశారు. రైతులకు అందించే ఎరువుల పై సబ్సిడిని తగ్గించి, గిట్టుబాటు ధర కల్పించకుండా చేసి రైతులను మోసం చేస్తున్నారని, ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లు దారాదత్తం చేస్తూ దేశంలోని యువతను నిరుద్యోగులుగా మారుస్తుందనీ ఆరోపించారు . కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి నిధులు కేటాయించాకుండా రాష్ట్రనికి అన్యాయం చేసిన రాష్ట్రలోని పాలక పార్టీలు నోరు మెదపక పోవడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికుల డిమాండ్ లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ వరలక్ష్మి, తిరుపతమ్మ , అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ టీ.వి.లలిత కుమారి, ఎన్.కుమారి, సిపిఎం మండల కార్యదర్శి టి.వీరస్వామి, సిపిఎం, జర్నలిస్టుల యూనియన్ నాయకులు సిహెచ్.విజయకుమార్, సీఐటీయూ మండల అధ్యక్షులు కె.పరమేశ్వరరావు, రైతుసంఘం నాయకులు ఎం.మాధవరెడ్డి, వి.కృష్ణ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, సీఐటీయూ ఉపాధ్యక్షులు నాగరాజు, అంగన్వాడీ, ఆశా, బిల్డింగ్ వర్కర్స్, మధ్యాహ్నం భోజన కార్మికులు, రైతు సంఘాలు, కార్మికులు తాటిటరులు పాల్గొన్నారు.

# ఇంటింటీ వ్యర్థాల సేకరణ లో ఎటువంటి లోపం ఉండరాదు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంటింటి వ్యర్థాల సేకరణలో అటువంటి లోపం ఉండరాదనీ, అవసరమైతే వాహనాల ట్రిప్పులు పెంచి వ్యర్థాలను పూర్తిస్థాయిలో సేకరించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం శాఖాధిపతులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లను, పారిశుధ్య కార్మికుల సమ్మె వలన వారు తీసుకుంటున్న చర్యలను అడిగారు. పర్మినెంట్ వర్కర్లతో పారిశుధ్య నిర్వహణ జరిపిస్తున్నామని వారు కూడా ఫీల్డ్ లోనే అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా చూసుకుంటున్నామని అన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు సమ్మెలో ఉన్న సందర్భంగా నగరంలో ఎక్కడ పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ, ఉన్న పారిశుధ్య కార్మికులతో ఎక్కడ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని, ఫీల్డ్ లోనే ఉంటూ ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే ఆ ప్రాంతానికి పారిశుధ్య కార్మికుల ద్వారా అక్కడున్న వ్యర్థాలను తొలగించేటట్టు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు పారిశుధ్య నిర్వహణపై ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. గురువారం అర్ధరాత్రి తో సమ్మె విరమిస్తారు కాబట్టి శుక్రవారం ఉదయం వ్యర్థాల సేకరణలో, పారిశుధ్య నిర్వహణలో విస్తృత చర్యలు తీసుకొని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అవసరమైతే వ్యర్థాల సేకరణ వాహనాలను ట్రిప్పులు పెంచి వ్యర్థాలను సేకరించాలని అన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం

● మోడీ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించిన ఎ.ఐ.టి.యు.సి.,సిఐటియు కార్మిక సంఘాలు. ● సీపీఐ, సీపీయం ల ఆధ్వర్యంలో ర్యాలీ.

**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 12( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం లో సీపీఐ, సిపిఎం, పార్టీ ల కార్మిక సంఘాలు ఎ ఐ టీ యూ సి, సి ఐ టీ యూ ల ఆధ్వర్యంలో నాలుగు కార్మిక కోడ్లను అమలు వ్యతిరేకిస్తూ మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు కె వి ఆర్ హైస్కూల్ సెంటర్ నుండి శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి సర్వత్రి క సమ్మె ను విజయ వంతం చేశారు.. ప్రభుత్వ ప్రవేటు విద్యా సంస్థలు, ఎస్ బి ఐ బ్యాంక్ లు వ్యాపార వర్గాలు, హోటల్స్, సినిమా హాల్స్ స్వచ్ఛందంగా మద్దత్తు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు వలం కొండ బ్రాహ్మం, సీపీఐ మండల కార్యదర్శి కనకపుడి బాబురావు, సిపిఎం నాయకులు గురవయ్య సిఐటియు నాయకులు దార నాగేశ్వర రావు






మాట్లాడుతూ నరేంద్రమోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ ఎజెండాను మరింత నిర్దాక్షిణ్యంగా అమలు జరుపుతున్నారు.2025 నవంబర్ 21వ తేదీ నుండి 4 కార్మిక కోడ్లను అమలుచేయాలని పూనుకున్నారు. తద్వారా కార్మిక ఉద్యమం పోరాడి,అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నిటినీ రద్దు చేయాలని భావించారు. రాజ్యాంగ స్ఫూర్తినీ, సుప్రీం కోర్టు తీర్పులనూ, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మార్గదర్శకాలన్నిటిని భూస్థాపితం చేయ సంకల్పించారు.కార్మికుల్ని కట్టుబానిసలుగా మార్చాలనుకున్నారు.నాలుగు కార్మిక కోడ్ల అమలు ప్రాథమిక హక్కులన్నింటికీ సవాలుగా మారనున్నది. కార్మిక కోడ్లు అమలులోకి వస్తే 8 గంIIల పనిదినం, కార్మికులు కనీస వేతనాలు,26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యగులుగా గుర్తించాలని,సామాజిక భద్రత, సంఘం పెట్టుకునే హక్కు సంఘాల రిజిస్ట్రేషన్లు, సంఘాల గుర్తింపు, సమిష్టి బేరసారాల హక్కు, సమ్మె హక్కు, ఆందోళనలు చేసే హక్కు అన్నీ తీవ్రమైన ప్రమాదంలో పడిపోతాయనీ వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోసీపీఐ నాయకులు గద్దం శ్రీనివాసరావు, కటారపు కన్నయ్య, ఎఐటియుసి నాయకులు జిల్లేపల్లి జిన్నా, పంద్ర కోల రాంబాబు, సిఐటియు నాయకురా లు సువో శల, రాజ్యల క్ష్మి, తురక కొండలు, పిడిమర్తి బాబు అంగన్వాడీ బి. నాగమణి,దామాల వాణి, ఆశ వర్కర్స్ గుర్రాల జ్యోతి పారిశు ధ్య కార్మికులు దుంపల గోపాలరావు, గుజర్లపూడి గోపి, కట్టా సుందరరావు, తుమ్మల గోపి తదితర కార్మికులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు పి.ఎం. జీవన్ జ్యోతి పథకం కొండంత అండ

**బాధిత కుటుంబానికి రెండు లక్షల పిఎంజెజెబివై చెక్కు అందించిన పండ్ల వర్తక సంఘ అధ్యక్షుడు గోకరకొండ బలరాం, పోస్టల్ అధికారులు..**



**గుడివాడ : ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అసంఘటిత కార్మికులకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కొండంత అండగా నిలుస్తుందని గుడివాడ పట్టణ పండ్ల వర్తక సంఘ అధ్యక్షుడు గోకర కొండ బలరాం పేర్కొన్నారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన పండ్ల వర్తక సంఘ సభ్యుడు గుండ్రెడ్డి భాస్కరరావు కుటుంబ సభ్యులకు, రైతు బజార్ వద్ద గల పంటల వర్తక సంఘం కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రెండు లక్షల చెక్కును పండ్లవర్తక సంఘ అధ్యక్షుడు బలరాం మరియు పోస్టల్ శాఖ అధికారులు గురువారం అందచేశారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ పరిధిలోనీ పండ్ల వర్తకుల సంక్షేమానికి సంఘం చేస్తున్న కృషిని పట్టణ టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య అభినందించారు. గుడివాడ పట్టణ పరిధిలోని పండ్ల వర్తక సంఘ సభ్యులందరికీ అధ్యక్షుడు బలరాం సొంత ఖర్చులతో ప్రతి సంవత్సరం యోజన పథకాన్ని కల్పించడం అభినందనీయమని పోస్టల్ శాఖ అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తపాల శాఖ సీనియర్ మేనేజర్ పులిపాటి గణేష్, పండ్ల వర్తకులు పెద్ది కిషోర్, గుండు వెంకట్రావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు పోరాడుదాం.

**దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం**



**విస్సన్నపేట ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలో లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు పోరాడదాం దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం అనే నినాదాలతో కమ్యూనిస్టు పార్టీలు కార్పొరేటర్ల ప్రయోజనాలు ప్రభుత్వ విధానాలను దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు కార్మిక కోడులను ప్రవేశపెట్టడం విచారకరమన్నారు. లేబర్ కోడలు రద్దు చేయాలని ఆధునిక బానిసత్వానికి తాము సిద్ధంగా లేము అన్నారు. పలు వామపక్ష పార్టీల నాయకులు అనుబంధ సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సిఐటియు నాయకులు నాగరాజు, కమ్యూనిస్టు నాయకులు జ్ఞాన రత్నం, భవన నిర్మాణ కార్మిక సంఘ పెద్దలు ఆకుల శ్రీనివాసరావు, ఏపీ ఎన్జీవో సంఘ అధ్యక్షులు రవి, ఏపీ జెఎసి సంఘ సభ్యులు కే లక్ష్మీ కళ్యాణి సుజాత భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు అప్పారావు కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిరసన ర్యాలీ



**కోడూరు, ఫిబ్రవరి12(వార్తా ప్రభ) :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశంలోని 10 కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు కోడూరు లోని శ్రీ గంగానమ్మ తల్లి దేవాలయం సెంటర్ నుంచి ప్రధాన సెంటర్ వరకు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు.నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం 26000 అమలు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పాత చట్టాన్ని అమలు చేసి కొత్త పథకాన్ని రద్దు చేయాలని, వ్యవసాయ రంగానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నినాదాలు చేశారు. అనంతరం కోడూరు ప్రధాన సెంటర్ వద్ద ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మూడు లక్షల మంది ఉద్యోగ కార్మికులు ప్రభుత్వ విధానాలతో పడుతున్న అవస్థలు గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆవుల బసవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం కోడూరు మండల కార్యదర్శి పోలబత్తిన మోహన్ రావు, సిఐటియు మండల కార్యదర్శి విక్టోరియా, మత్స్య కార్మిక సంఘం మండల కార్యదర్శి కొప్పనాతి తాతయ్య, రైతు సంఘం నాయకులు రేపల్లె యోగ ప్రకాష్, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నాయకులు సింగోతు నాగేంద్రం, అంగన్వాడి, ఆశ వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు, మిడ్ డే మీల్స్ కార్మికులు, ఎలక్ట్రిషన్ కార్మికులు ఆటో కార్మికులు పాల్గొన్నారు.



బాపట్ల గోల్డెన్ సాండ్ రిసార్ట్స్ లో జరిగిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ రీజినల్ సెమినార్ నందు అత్యంత ప్రతిష్టాత్మకమైన రీజనల్ డైరెక్టర్ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డ్‌ను రీజినల్ డైరెక్టర్ విద్యాధర సావంత్, రీజినల్ మేనేజర్ రాజేష్, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సినీ నటులు కె. ప్రదీప్ చేతుల మీదుగా ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ ఉరిటి రామారావు అందుకుంటున్న దృశ్యం.. ఈ సందర్భంగా డిప్యూటీ రీజినల్ మేనేజర్ నరేష్ బాబు, బ్రాంచ్ విఎస్‌హెచ్‌వి ప్రసాద్ తదితరులు రామారావును అభినందించారు.**గుడివాడ :(వార్తా ప్రభ ప్రతినిధి)**

# కార్మికులు హక్కులు కాపాడే ఉద్యమం నున్న లో....



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ రూరల్ మండలంలోని నున్న గ్రామంలో– లేబర్ కోడ్ల రద్దు డిమాండ్ చేస్తూ చెరువు సెంటర్ నుండి కోటకట్ట సెంటర్ వరకు ర్యాలీ జరిగింది. అనంతరం ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు జి.వి.రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మాతంగి ఆంజనేయులు, గుంటక చిన వెంకటరెడ్డి, కోటేశ్వరమ్మ, ఝాన్సీ, ప్రభాకర్ రెడ్డి, శివయ్య ప్రసంగించారు. ఆందోళనకు నాగరాజు, శివయ్య, హుస్సేన్, సట్టు శ్రీనివాసరావు, సీహెచ్.రాంబాబు, పోలారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కే శ్రీనివాసరెడ్డి, కృపమ్మ, ఏసుపాదం సుబ్బారావు, నాగమణి, సురేష్, అజయ్, నాగమల్లేశ్వరరావు తదితరులు నాయకత్వం వహించారు. అంబాపురం నుండి నున్న వరకూ పంచాయతీ వర్కర్స్, ఆశాలు, అంగన్వాడీలు, బిల్డింగ్ వర్కర్స్, ఏ ఐ కె ఎస్ తదితర సంఘాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ శనివారం, సెలవు అయినప్పటికీ పన్ను చెల్లింపులకు వింసి 13 క్యాష్ కౌంటర్లు అందుబాటులో కలవు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఫిబ్రవరి 14, 2026, రెండవ శనివారం సెలవు దినము అయినప్పటికీ పన్ను చెల్లింపులకు విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో గల 13 కాష్ కౌంటర్లు అందుబాటులో ఉంటాయని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 14, 2026 శనివారం సెలవు దినము అయినప్పటికీ, ఇంటి పన్ను , ఖాళీ స్థలాల పన్ను, డ్రైనేజీ పన్ను, నీటి పన్ను చెల్లింపులకు ప్రజల సౌకర్యార్థం నగరపాలక సంస్థ పరిధిలో గల 13 క్యాష్ కౌంటర్లు అందుబాటులో ఉంటాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పన్ను చెల్లింపులు చేసుకోగలరని కోరారు.

## గ్రామీణ మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**ఎన్.ఐ.ఆర్.డి లో హ్యాండ్ మేడ్ పేపర్ ప్రొడక్ట్స్ పై 4వ రోజు శిక్షణ**
**స్క్రీన్ ప్రింటింగ్, పల్ప్ , షీట్ నిర్మాణం తయారీ లో శిక్షణ**

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 12 :,(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ గ్రామీణ మహిళలు తమ జీవనోపాధి అవకాశాలను విస్తరించుకుని ఆర్థికంగా స్వాలంబన సాధించే దిశగా నడిపించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ సారథ్యంలో కేశినేని ఫౌండేషన్, ఎన్.ఐ.ఆర్.డి సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి ప్రధాన కార్యాలయంలో హ్యాండ్ మేడ్ పేపర్ ప్రొడక్ట్స్ తయారీపై అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఎన్టీఆర్ జిల్లా కు చెందిన ఎస్.హెచ్.జి మహిళలు అందిపుచ్చుకుంటున్నారు. ఫిబ్రవరి 9 వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో నాలవ రోజు గురువారం ఎన్.ఐ.ఆర్.డిలో ఎస్.హెచ్.జి మహిళలు పొందిన శిక్షణ వివరాలను తెలియజేస్తూ ఎంపీ కేశినేని శివనాథ్, కేశినేని ఫౌండేషన్ కార్యాలయం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిందిఎన్.ఐ.ఆర్.డి లో హ్యాండ్ మేడ్ పేపర్ ఉత్పత్తుల తయారీకి సంబంధించి గాంధీ హ్యాండ్ మేడ్ పేపర్ యూనిట్ అధికారి జె.రవీంద్రరావు నేతృత్వంలో పల్ప్ తయారీ, షీట్ నిర్మాణం, స్క్రీన్ ప్రింటింగ్, ఎన్వలప్ కవర్స్, పెన్స్ స్టాండ్ తయారీ పై అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించారు. అనంతరం వీటిని ఎలా తయారు



చేయాలో శిక్షణ ఇచ్చారు.. అలాగే స్క్రీన్ ప్రింటింగ్ యూనిట్ ను సందర్శించారు.

## కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా సమ్మె....




**గుడ్లవల్లేరు:ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ గురువారం సమ్మె నిర్వహించబడిందని గుడివాడ బ్యాంకు ఉద్యోగుల లోకల్ కో–– ఆర్డినేషన్ కమిటీ కార్యదర్శి చిలుముల అభయ ఆంజనేయ స్వామి తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని ఆయన అన్నారు. బ్యాంకుల్లో తగినంత నియామకాలు చేపట్టాలన్నారు. ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాలను రద్దు చేయాలన్నారు. నేషనల్ పెన్షన్ సిస్టమ్ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. కార్పొరేట్ రుణ బకాయిలను కఠిన చర్యల ద్వారా వసూలు చేయాలన్నారు. కార్మిక హక్కులను పరిరక్షించి, ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాలని కోరారు. సమ్మె సందర్భంగా ఉద్యోగులు సమావేశమై ప్రభుత్వ విధానాలపై తమ గట్టి నిరసన వ్యక్తం చేశారు. నాయకులు ప్రసంగిస్తూ కార్మిక వర్గ హక్కుల సాధన వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సమ్మె శాంతియుతంగా జరిగి ఉద్యోగుల నుండి ఉత్సాహభరితమైన స్పందన లభించింది.

# వైభవంగా శ్రీ సువర్చల సహిత ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దేవస్థానం మహారాజ ద్వారము ప్రారంభోత్సవం

**44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చేతులమీదుగా మహా రాజద్వారము ప్రారంభోత్సవం**



**విజయవాడపశ్చిమ ఫిబ్రవరి 12 : (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక 44వ డివిజన్ చెరువు సెంటర్ కొండ ప్రాంతంలో ఉన్న శ్రీ సువర్చల సహిత ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దేవస్థానం, శ్రీ గంగా అన్నపూర్ణ సమేత స్వయంభూ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం మహా రాజద్వారం (ఆర్చి) ప్రారంభోత్సవం 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చేతుల మీదుగా జరిగింది. గురువారం ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛాటనలు, ఆశీర్వచనాల మధ్య ఎంతో వైభవంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి మాట్లాడుతూ ఎన్నో దేవాలయాల సమాహారమైన ఈ ఆలయాల రాజద్వారాన్ని తాను ప్రారంభించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఆలయాలను దర్శించుకుని తరించాలని ఆమె కోరారు. 44వ డివిజన్ తెలుగుదేశం నాయకులు మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఈ ఆలయాలకు మహా రాజ ద్వారాన్ని ఏర్పాటు చేసిన ఆలయాల పాలకవర్గానికి , దాతలకు అభినందనలు తెలియజేశారు. కోరిన కోర్కెలు తీర్చే శ్రీ స్వామి వార్ల ఆలయాలకు ఎంతో విశిష్టత ఉందని, ఈ ప్రాంతం అభివృద్ధికి ఎంతో చరిత్ర ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహదేవు అప్పాజీ రావు, మరుపిళ్ళ రాజేష్, అత్తులూరి ఆదిలక్ష్మి పెదబాబు తదితర ప్రముఖులు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సువర్చలా సహిత ప్రసన్న ఆంజనేయ స్వామిదేవస్థానం కమిటీ – 2025 గౌరవ అధ్యక్షులు ఉప్పలపాటి శివ ప్రసాద రాజు, అధ్యక్షులు డాక్టర్ కాకర్లపూడి వెంకట రమణ రాజు, ఉపాధ్యక్షులు సామంతపూడి వెంకట వరప్రసాద రాజు(మున సబు), కళ్ళేపల్లి నరసరాజు, ప్రధాన కార్యదర్శి తూములూరి కామయ్య శాస్త్రి, సహాయ కార్యదర్శులు కుండనాల అనంత నాగు, ఉప్పలపాటి రాయపరాజు, కోశాధికారి నారిండి కిషోర్ కుమార్, కార్యవర్గ సభ్యులు అడిగోపుల రంగయ్య, మందపాటి రాజేంద్ర ప్రసాద్, కాకర్లపూడి రాఘవ రాజు, ఉప్పలపాటి విజయ రాఘవ వర్మ, నరెడ్ల రామారావు, వలివర్తి భావన్నారాయణ రాజు, కారంశెట్టి వెంకట రాధాకృష్ణ మూర్తి, కోట వెంకట గురునాధ రావు, చిట్టూరి రంగారావు,పరిమి మల్లేశ్వరరావు, కోకా సాయి ప్రసాద్,గంధం అంజిబాబు, తిరుమలరాజు ప్రదీప్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఠాకూర్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా హాల్ ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగ శ్రీనివాస్ గౌడ్
- విద్యార్థులతో ముచ్చటించిన అతిథులు.. పాఠశాల సౌకర్యాల పట్ల హర్షం





**కుత్బుల్లాపూర్/రంగారెడ్డి నగర్, ఫిబ్రవరి 12, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని రంగారెడ్డి నగర్ డివిజన్ (281) గాంధీ నగర్లో ఉన్న ఠాకూర్ పబ్లిక్ స్కూల్ లో నూతనంగా నిర్మించిన హాల్ ప్రారంభోత్సవ వేడుక గురువారం అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారి సాయి కుమార్ ఆహ్వానం మేరకు బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగ శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి హాల్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగ శ్రీనివాస్ గౌడ్ హాల్ను ప్రారంభించిన అనంతరం విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కొద్దిసేపు ముచ్చటించారు. పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించడం వల్ల విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బుర్ర మణికంఠ, జీఎస్ గజానంద్ అవాతె, నారాయణ గౌడ్, రాజు భాయ్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సైబరాబాద్ 24వ ఆవిర్భావ వేడుకలు

- మానవత్వం చాటుకున్న దుండిగల్ పోలీసులు!
- పల్లవి అనాథాశ్రమంలో పండ్లు, దుస్తుల పంపిణీ
- అనాథలు, వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసిన పోలీస్ సిబ్బంది
- పోలీస్ స్టేషన్లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ




**దుండిగల్, ఫిబ్రవరి 12, (వార్తాప్రభ) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని దుండిగల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సేవా కార్యక్రమాలతో తమ ప్రత్యేకతను చాటుకున్నారు. కేవలం శాంతిభద్రతల పరిరక్షణే కాకుండా, సామాజిక బాధ్యతలోనూ తాము ముందుంటామని నిరూపించారు. వేడుకల్లో భాగంగా తొలుత దుండిగల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బంది జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా కమిషనరేట్ సాధించిన ప్రగతిని, ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తు చేసుకున్నారు.

**అనాథాశ్రమంలో ఆత్మీయ వేడుక** అనంతరం దుండిగల్ పోలీసులు డి–పోచంపల్లిలోని పల్లవి అనాథాశ్రమం ను సందర్శించారు. అక్కడ ఉన్న 55 మంది అనాథలకు, వృద్ధులకు నూతన వస్త్రాలు మరియు పండ్లను పంపిణీ చేశారు. వారందరి మధ్య కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. పోలీసుల ఆత్మీయ పలకరింపుతో ఆశ్రమవాసుల ముఖాల్లో చిరునవ్వులు విరిశాయి. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. ఇది తమకు ఎంతో హృదయపూర్వకమైన అనుభూతిని ఇచ్చిందని, ఈ క్షణాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని భావోద్వేగానికి

# లేబర్ కోడ్ రద్దు చేసే వరకు పోరాడుదాం

**ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేద్దాం -సిఐటియు పిలుపు**



**రౌతులపూడి ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల కేంద్రమైన రైతులపూడి తహాశీల్దారు కార్యాలయ ఆవరణలో సీఐటీయు ధర్నా నిర్వహించారు. మండలంలో రోజువారి కార్మికులు తాపీ మేస్త్రీలు అంగన్వాడి వర్కర్స్ ఆశా వర్కర్స్ షమ్మి లో పాల్గొన్నారు అంగన్వాడి మండల అధ్యక్షురాలు రత్నకుమారి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ఆయాగ్రామ కూలీలు సిపిఐ ఎంఎల్లిబరేషన్ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సమ్మె ముఖ్య ఉద్దేశం నాలుగు లేబర్ కోడింగ్ రద్దు చేయాలని విబి రంమజీ చట్టం రద్దు చేయాలని ఎంజీఎంఆర్ జీఎస్ జీఏ చట్టాన్ని ఎదవిధిగా అమలు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కారణ నిలిపివేయాలని 12 గంటల పని విధానాన్ని రద్దుచేసి ఎనిమిది గంటలను కొనసాగించాలని విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను వర్కర్లను రెగ్యులర్ చేయాలని స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని లేబర్ కోడలతో కార్యవర్గంపై మోడీ ప్రభుత్వం తలపెట్టిన దాన్ని ప్రతిఘటించండని పిలుపునిచ్చారు. వచ్చేనెల ఫిబ్రవరి 12న జరగబోయే దేశీయత సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అరిచేతులలో బెల్లం పెట్టి మా చేతిని నాకు మన్నట్లు ఉంది ఈ కూటమి ప్రభుత్వాన్ని మోడీ ఇచ్చిన లేబర్ అసలే అరకొరగా అమలవుతున్న కార్మిక చట్టాలను కార్మికులకు ఏమాత్రం ప్రయోజనకరంగా లేని లేబర్ కోడ్ లో తెచ్చి కార్మికుల జీవితాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చిన్న భిన్నంగా చేస్తున్నాయని నిర్మాణ శాఖ కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చేనెల 12వ తేదీన దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు అఖిల భారత సైనిక వ్యవసాయ కార్మిక సంఘాల నిర్ణయించాయి. ఫిబ్రవరి 12వ తేదీన జరుగుతుంది మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లో నమోదు చేయడానికి సన్నద్ధమైంది ఈ 2026 ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు లేబర్ కోడ్ లో అమలు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తుందని ఈ కోడ్ లో కార్మికులకు మేలు చేస్తాయని అబద్ధపు ప్రసరాన్ని విస్తృతంగా నిర్వహిస్తూ నిజాన్ని దాచి పెట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తుందని ఇప్పటివరక అబద్ధమైన రక్షణ మౌలిక హక్కులను కల్పించిన అన్ని కార్మికు చట్టం రద్దుచేసి తీసుకొచ్చిన ఈ నాలుగు లేబర్ కార్మికుల యజమానులకు బానిసలు మార్చేయడానికి ఉద్దేశించబడ్డాయి కార్మికులను వంద నుంచి 150 సంవత్సరాల క్రితం ఉన్న దారుణ పరిస్థితులు వైపుకు తిరిగి నడిపిస్తున్నాయని ఈ కోడ్ అమలులోనికివస్తే కార్మికుల సమ్మెకు నిర్వీర్యం చేయబడుతుందని ఫలితంగా యజమానులతో వేతనాలు పెంపు కొరకు ఆడే సన్నాయి సన్నగిల్లుతుందని కార్మిక సంఘాల నిర్మాణ కష్టతరంగామారి ట్రేడ్ యూనియన్ ఉద్యమ బలహీనపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ వర్కర్స్,తాపీ మేస్త్రిల సంఘం ఆశ వర్కర్ల సంఘం ఆయా గ్రామా కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీరాముని ఆలయాలకు బహుమతులు అందజేసిన చిలుకూరి రామ్ కుమార్



**రౌతులపూడి ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రౌతులపూడి మండలం లచ్చిరెడ్డిపాలెం ఎస్. అగ్రహారం గ్రామంలో భాజపా సీనియర్ నాయకులు చిలుకూరి రాంకుమార్ పర్యటన చేశారు శ్రీరాముని నూతన ఆలయాల నిర్మాణాల కొరకై ఒక్కొక్క ఆలయానికి రూ.10,116లు విరాళం అందజేశారు. అలాగే ఉదయం సాయంత్రం మధుర గీతాలు ప్రజలకు ఆలపించుట కొరకై రూ.15వేలు విలువ చేసే మైక్ సెట్టు చిలుకూరి రామ్ కుమార్ చేతుల మీదుగా కమిటీ వారికి బహుకరించారు.ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భజన సమాజం వారు హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు చిత్ర పాపారావు,మాన్యెల్తి వెంకటరమణ, తదితరులు భాజపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించండి

**జయగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ ఠాగూర్ అరుణ్ సింగ్**



**మల్కాజిగిరి :ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జయగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ ఠాగూర్ అరుణ్ సింగ్ వెల్లడించారు. గురువారం గౌతమ్ నగర్ కాలనీలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అరుణ్ సింగ్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో గౌతమ్ నగర్ రైల్వే గేట్ వద్ద ఆర్ యు బి, మల్లికార్జున నగర్ లో నెలకొన్న యు ఎల్ సి సమస్యతోపాటు జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ లో నివాసముంటున్న నివాసితులకు క్రమబద్ధీకరణ వంటి సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. అలాగే గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు డ్రైనేజీ, రోడ్లు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణంతో పాటు పలు ప్రాంతాలలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయని తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఎత్తు తక్కువగా ఉండి రోడ్డుకు ఆనుకొని ఉండటం వల్ల నిత్యం రాకపోకలు సాగించే పాదాచారులతో పాటు వాహనదారులు ప్రమాదాలకు గురయ్యా అవకాశం ఉందని తెలిపారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో తాను బరిలో ఉంటానని పేర్కొన్నారు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి గౌతమ్ నగర్ డివిజన్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

## సాయిబాబా దేవాలయ అభివృద్ధికి రూ.5116 లు విరాళం...



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 12( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు గ్రామంలోని చెరువు కట్ట వద్ద వున్న శ్రీ సాయిబాబా దేవాలయ అభివృద్ధికి పెనుగంచిప్రోలు తహసీల్దార్ కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న వత్సవాయి మండలం వత్సవాయి గ్రామానికి చెందిన వడ్లమూడి అనిత గురువారం 5,116/–రూపాయలు విరాళాన్ని దేవస్థాన అర్చకులు రేలంగి భాస్కర్ శర్మ కి అందజేశారు, దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని వడ్లమూడి అనిత పేర్కొన్నారు..

## శ్రీదేవి ఉత్సవ కమిటీ చే ఆదిబాబుకు సన్మానం

**అమలాపురం ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వివిధ సేవా



కార్యక్రమాలు నిర్వహిస్తూ,నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, పట్టణ అభివృద్ధికి దోహదం చేస్తూనే, క్రీడా రంగంలో సైతం రాణిస్తున్న ఆశెట్టి ఆదిబాబు యువతకు ఆదర్శం అని శ్రీదేవి ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంగాబత్తుల రాంబాబు అన్నారు. ఇటీవల జరిగిన ఉభయగోదావరి జిల్లాల పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బెంచ్ ప్రెస్ విభాగంలో బంగారు పతకం సాధించిన ఆదిబాబు దంపతులను స్థానిక శ్రీదేవి మార్కెట్లో, శ్రీదేవి ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పండితుల వేద మంత్రోచ్చారణ మధ్య దుశ్శాలువా,నూతన వస్త్రాలు,జ్ఞాపికలతో ఆదిబాబు దంపతులను సన్మానించారు. పలువురు ఉత్సవ కమిటీ సభ్యులు, వర్తకులు పూలమాలలతో సత్కరించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సలాది గోవిందు, ఆకుల నాగేశ్వరరావు, రేపాక సత్యనారాయణ, కొండేటి వెంకటేశ్వర రావు,మామిడిపల్లి రాంబాబు,కోకా నానిబాబు,వంటెద్దు గంగాద్రి,కుప్పాల రామకృష్ణ,గంగాబత్తుల దొరబాబు,కొర్లపాటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రికభారత్ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపిన బేరి రామచంద్ర బృందం



**హైదరాబాద్, ఫిబ్రవరి 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ కిసాన్ మోర్చాపిలుపు మేరకు జరుగుతున్న భారత్ బంద్ కు పూర్తి మద్దతు తో పాల్గొని బంద్ పాటించాలని మద్ధతు తెలియచేయాలని ప్రజల్ని కోరడం జరిగింది. లేబర్ కోర్సు రద్దు ప్రైవేటీకరణ ఆపాలనే డిమాండ్ కు పూర్తి మద్దతు తెలియజేస్తున్నానని తెలిపారు. కేంద్రం ఏకపక్షాన తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని వారి పిల్లలకు ఉచిత విద్యా వైద్యం అందించాలని ఆయన అన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188